


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 333 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 07 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## రాజధాని అమరావతిలో

# భూ కేటాయింపులపై కీలక నిర్ణయం

గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.

వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు.

ఈ 15.13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

రాజధాని ప్రాంతంలో 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు జరిగాయని మంత్రి పి.నారాయణ వివరించారు.





2లో

అమరావతి, మే 06: గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు. తొమ్మిది టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు అనుమతి సైతం ఇచ్చిందని తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్డీయే 47వ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు జీవోఎం కూడా సమావేశమై.. రాజధానిలో భూ కేటాయింపులపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను మంత్రి పి నారాయణ వెల్లడించారు. రూ. 517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చిందని చెప్పారు. మొత్తంగా రూ. 1732. 31 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అలాగే 190 ఏంఎల్డీల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 568. 57 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అందుకు రూ. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందన్నారు.

## పూర్తి సహకారం

# అందిస్తాం




2లో

- ప్రధాని మోదీకి ఖతార్ అమీర్ షేక్ తమీమ్ హామీ
- పహల్గామ్‌లో ఉగ్రదాడి... ఖతార్ అమీర్ షేక్ తమీమ్ నుంచి ప్రధాని మోదీకి ఫోన్
- బాధిత కుటుంబాలకు

ఖతార్ అమీర్ ప్రగాఢ సంతాపం

- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ
- దాడి సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో పూర్తి సహాయం

# యుద్ధానికి సిద్ధమా..



- భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధం జరిగితే పరిస్థితి ఏమిటి?
- ఆ ప్రభావం ఇరు దేశాల మీద.. మరి ముఖ్యంగా ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోంది.
- యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది.
- పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చవుతుందని ఓ అంచనా.

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్?లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్??ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్ల, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.

యుద్ధం ప్రారంభమే కాకూడదు..

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. మిగతా..2లో

## రష్యా రాజధానిపై 100 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్



2

- ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడులు
- మాస్కో సమీపంలో నాలుగు, ఇతర ప్రాంతాల్లో 9 విమానాశ్రయాలు మూసివేత
- ఖార్కివ్‌పై రష్యా డ్రోన్ల దాడి... పౌరులకు గాయాలు, ఆస్తి నష్టం.


రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు దిశగా అమెరికా వంటి దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఆగడం లేదు. తాజాగా ఉక్రెయిన్ దళాలు రష్యా భూభాగంపై భారీ స్థాయిలో

## అమరావతి రాజధానిపై

# సీఆర్డీయే భేటీ

## చంద్రబాబు కీలక నిర్ణయాలు..!

- మోడీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఇవాళ సమావేశమైన సీఆర్డీయే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.
- రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం చేసేందుకు వీలుగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.
- ఆయా భవనాల వద్ద అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం రూ.194 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చిందన్నారు.
- 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు రాజధాని ప్రాంతంలో జరిగాయని మంత్రి నారాయణ వెల్లడించారు.




వివరాలు 2లో..

అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోడీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఇవాళ సమావేశమైన సీఆర్డీయే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన

## కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకోండి - నెల రోజులు మాత్రమే గడువు



2

- బుధవారం నుంచి రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తామన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- కొత్త కార్డులు, మార్పులు-చేర్పులు, చిరునామా మార్చుకోవచ్చని వెల్లడి
- కుటుంబసభ్యుల పేర్లు అన్నీ చక్కగా కనిపించేలా స్మార్ట్ కార్డు జారీ ఉంటుందని మంత్రి వెల్లడించారు.

అమరావతి : కొత్త రేషన్ కార్డుల జారీ ఈ-కేవైసీ కోసం ఆలస్యం అయ్యిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## తెలంగాణకు 4000 సోలార్ పవర్ ప్లాంట్లు కేటాయించండి..

### కేంద్రానికి డీసీఎం భట్టి వినతి



2

- అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న తెలంగాణ రాష్ట్రానికి తగు రీతిలో కేంద్రం సహాయ, సహకారాలు అందించాలని
- పీరియడ్ ప్రకారం పునః సమీక్ష అనంతరం కేటాయింపులను 4000 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు తగ్గించి ఇవ్వాలని సమాచారం

తెలంగాణలో వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలుచేస్తున్నది. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## కేసీఆర్‌ను దూషిస్తే

# నాలుక చీరేస్తాం..

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్

- మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనెనట అని రేవంత్ పనితీరును ఉద్దేశించి కేటీఆర్ విమర్శించారు.
- ఒక్క హామీ అమలు చేసేందుకు పైసల్లేవ్ అని అంటున్నరు.
- కచ్చితంగా ప్రజల తరపున అడుగుతాం.. వదిలిపెట్టం. పరిపానల చేతగాకపోతే తప్పుకో..
- కేసీఆర్‌ను ఇప్పటిదాకా ఎన్ని మాటలు అన్న పడ్డాం. ఇక నుంచి కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే మాత్రం నాలుక చీరేస్తాం..



వివరాలు 2లో..

హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే నాలుక చీరేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనెనట అని రేవంత్ పనితీరును ఉద్దేశించి కేటీఆర్ విమర్శించారు. ఇదే బీద అరుపులు అరుస్తున్నాడు సీఎం. ఇంకో దిక్కు తెలంగాణ రైజింగ్, ఫ్యూచర్ సిటీ.. లక్షన్నర కోట్లు మూసీ.. 420 హామీలు ఇచ్చారు. ఒక్క హామీ అమలు చేసేందుకు పైసల్లేవ్ అని అంటున్నరు. కచ్చితంగా ప్రజల తరపున అడుగుతాం..

## కేటీఆర్‌పై నిప్పులు చెరిగిన

# మంత్రి సీతక్క



2

- కేసీఆర్ హయాంలో చేసిన అప్పులు తెలంగాణ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయని
- 6 వేల కోట్లు వడ్డీ రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
- తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని సీతక్క స్పష్టం చేశారు.
- ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తామని సీతక్క హామీ ఇచ్చారు.

## రష్యా రాజధానిపై

# 100 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్

డ్రోన్లతో విరుచుకుపడగా, రష్యా కూడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఈ దాడుల నేపథ్యంలో మాస్కో సహా పలు ప్రాంతాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఉక్రెయిన్ నేడు రష్యాలోని డజనుకు పైగా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని వందకు పైగా డ్రోన్లతో దాడులు చేపట్టింది. ఈ దాడుల ధాటికి మాస్కో సమీపంలోని నాలుగు ప్రధాన విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పలు డ్రోన్లను తమ వాయు రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా కూల్చివేశాయని రష్యా అధికారులు తెలిపారు. అయినప్పటికీ, ఈ దాడుల కారణంగా మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయని, వాటి కార్యకలాపాలను కూడా నిలిపివేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ 'రోసావియాట్సియా' ఒక ప్రకటనలో పేర్కొంది. మరోవైపు, రష్యా దళాలు కూడా ఉక్రెయిన్‌పై తమ దాడులను కొనసాగించాయి. రష్యా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరంపై రష్యా బలగాలు 20కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు సమాచారం. ఈ దాడిలో నలుగురు పౌరులు గాయపడగా, స్థానిక మార్కెట్‌లోని దాదాపు 100 స్టాళ్లు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మరో ప్రాంతంలో రష్యా జరిపిన బాంబు దాడుల్లో ఏడుగురు పౌరులు గాయపడినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. కాగా, రెండో ప్రపంచ యుద్ధ విజయం 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'విక్టరీ డే' సందర్భంగా మే 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు ఉక్రెయిన్‌పై తాత్కాలిక కాల్పుల విరమణను పాటిస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

# అమరావతి రాజధానిపై సీఆర్డీయే భేటీ

సీఆర్డీయే 47వ భేటీలో రాజధానిలో భూముల కోసం వచ్చిన ప్రతిపాదనలపై చర్చించడంతో పాటు కేటాయింపులకు ఆమోద ముద్ర వేశారు. అలాగే రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం చేసేందుకు వీలుగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ జరిగిన సీఆర్డీఏ భేటీలో మొత్తం 10 అంశాలపై సీఎం చంద్రబాబు, మున్సిపల్ మంత్రి నారాయణ, ఇతర అధికారులు చర్చించారు. అనంతరం ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ వెల్లడించారు. ఇందులో గెజిటెడ్ అధికారుల క్వార్టర్ల పూర్తికి రూ.514.41 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఆయా భవనాల వద్ద అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం రూ.194 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చిందన్నారు. 9 టవర్ ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు కూడా సీఆర్డీఏ అనుమతి మంజూరు చేసింది. రూ.517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చారు. మొత్తంగా రూ.1732.31 కోట్ల విలువైన పనులకు ఆమోదం తెలిపారు. 190 ఎంఎల్డీల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.568.57 కోట్ల తో టెండర్ పిలిచేందుకు కూడా సీఆర్డీఏ అనుమతిచ్చింది. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ఆమోదముద్ర వేశారు. అలాగే అమరావతిలో 3.5 కిలోమీటర్ల ఈ3 రోడ్డును ఎలివేటెడ్ రోడ్డుగా చేసేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే ఈ15, ఈ13 రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా అనుమతి ఇచ్చారు. అటు లా యూనివర్సిటీ కి 55 ఎకరాలు,క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీ కి మరో 6 ఎకరాలు కేటాయించారు. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయించారు. మరోవైపు అమరావతిలో ఆదాయపు పన్ను శాఖ కార్యాలయానికి 0.78 ఎకరాలు,రెడ్ క్రాస్ సొసైటీ కి 0.78ఎకరాలు,కోస్టల్ బ్యాంకు కు 0.40 ఎకరాలు, ఐఅర్సీటీసికి ఎకరా భూమి కేటాయించారు. గతంలో 64 సంస్థలకు ఇక్కడ భూ కేటాయింపులు జరిగాయి. ఇప్పటి వరకూ 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు రాజధాని ప్రాంతంలో జరిగాయని మంత్రి నారాయణ వెల్లడించారు.

# కేటీఆర్‌పై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలకు మంత్రి సీతక్క తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులు తెలంగాణ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఆయన చేసిన అప్పుల భారం కారణంగానే, నేడు రాష్ట్రం ప్రతి నెలా రూ. 6 వేల కోట్లు వడ్డీ రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నిజంగా సత్తా కలిగిన నాయకుడే అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఆయన ఎక్కడికి పత్తా లేకుండా పోయారని ఆమె సూటిగా ప్రశ్నించారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల మరణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించదా? వారి ప్రాణాలను బలిగొన్నది బీఆర్ఎస్ కాదా? అని ఆమె నిలదీశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, దీని నుంచి బయటపడటానికి తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని సీతక్క స్పష్టం చేశారు. కేటీఆర్ విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని, దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తామని సీతక్క హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది, రాష్ట్రానికి మంచి భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## పూర్తి సహకారం అందిస్తాం:

# ప్రధాని మోదీకి ఖతార్ అమీర్ షేక్ తమీమ్ హామీ

ఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఖతార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలకు తమ పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ ద్వారా సంభాషించి, ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ మధ్య జరిగిన సంభాషణలో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధానంగా చర్చకు వచ్చింది. ఈ దాడిని ఖండించిన అమీర్, ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి తమ దేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు భారత్ చేసే అన్ని ప్రయత్నాలకు పూర్తి సహకారం ఉంటుందని ఆయన ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో ఖతార్ అమీర్ చూపిన సంఘీభావానికి, అందించిన మద్దతుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరు దేశాల నేతలు తమ సంభాషణ సందర్భంగా భారత్-ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఖతార్ అమీర్ భారత పర్యటన సందర్భంగా తీసుకున్న కీలక నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పాన్ని కూడా వారు పునరుద్ఘాటించారు.

## రాజధాని అమరావతిలో

# భూ కేటాయింపులపై కీలక నిర్ణయం

ఇక 3. 5 కిలోమీటర్ల ఈ3 రోడ్డు ఎలివేటెడ్ రోడ్డుకు సైతం అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు. ఈ 15,13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని రూ.70, రూ.387 కోట్లలో చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అయితే లా యూనివర్సిటీకి 50 ఎకరాలు.. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు.. బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు కేటాయింపులు చేయాలని నిర్ణయించామని చెప్పారు. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0. 40 ఎకరాల కేటాయించామన్నారు. ఐఅర్‌సిటీసికి ఎకరా భూమి కేటాయింపు చేశామని తెలిపారు. ఈ రోజు 7 సంస్థలకు భూ కేటాయింపులను మంత్రుల కమిటీ నిర్ణయించిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని చెప్పారు. ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు జరిగాయని మంత్రి పి.నారాయణ వివరించారు.

# కేసీఆర్‌ను దూషిస్తే నాలుక చీరేస్తాం..

మొదటి పేజి తరువాయి



పరిపానల చేతగాకపోతే తప్పుకో.. రాజీనామా పెట్టు నాతో అయితలేదు అని.. ఢిల్లీకి మూటలు పంపుడు.. ఇక్కడ మేనేజ్ చేసుడు నాతోటి అయితలేదు అని, చేతులేత్తేస్తున్నా.. ఐపీ డిక్లేర్ చేస్తున్న అని వెళ్లిపో. అంతేకానీ తెలంగాణను తిడుతా అంటే ఇన్నాళ్లు ఉపేక్షించాం.. ఇక నుంచి ఊరుకోం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. చివరిసారి చెబుతున్నాం.. కేసీఆర్‌ను ఇప్పటిదాకా ఎన్ని మాటలు అన్న పడ్డాం. ఇక నుంచి కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే మాత్రం నాలుక చీరేస్తాం.. ఆ రోజు కూడా వస్తది.. తప్పకుండా యాది పెట్టుకో. ఎవ్వడు వందల సంవత్సరాల కోసం పుట్టలేదు.. ఎవ్వడు వేల సంవత్సరాలు ఉండడు. పక్కా చెబుతున్నాం ముమ్మాటికీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే. నీ దిక్కుమాలిన పరిపాలన వల్ల అతలాకుతలమైన తెలంగాణను మళ్లా గాడిన పెట్టే సత్తా ఉన్న నాయకుడు కేసీఆరే. అడ్డమైన హామీలు ఇచ్చినందుకు క్షమాపణ చెప్పి తప్పుకో.. రాష్ట్రాన్ని నిందించడం, దూషించడం మానుకోవాలని చెబుతున్నాను అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

# యుద్ధానికి సిద్ధమా.. తర్వాత పరిస్థితి ఏమిటి

మొదటి పేజి తరువాయి

దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చవుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

### ఆ రంగానికే భారీగా నిధులు..

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

### ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది.



అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

### వార్ ట్యాక్స్ అంటే..

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

### ఇప్పటికే పరిస్థితి దారుణం..

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతోపాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు.

ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్ధం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాశ్మీర్ పర్యాటకంపై వేలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అవి సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రాష్ట్రంలో ఆదాయం భారీగా తగ్గనుంది. ఏదీ ఏమైనా యుద్ధం జరిగితే మాత్రం.. ఆ ప్రభావం ప్రజలపై పన్నుల రూపంలో నడ్డి విరచనున్నాయన్నది ఎవరి కాదనలేని సత్యం. ఎందుకంటే.. యుద్ధంలో గెలిచినా.. ఓడినా ఆ ప్రభావం ఆ దేశ ప్రజలపై ఏదో రూపంలో ప్రభావం చూపనున్నదన్నది సుస్పష్టం.

### ఆ దిశగా భారత్ చర్యలు..

ఇక యుద్ధం ప్రారంభించడం కంటే.. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశం తాలుకా ఆర్థిక మూలాలపై వేటు పడేలా చర్యలు తీసుకోవాలి. అలా అయితేనే ఆ దేశం తాలుకా ఉగ్ర వాద కోరలను పీకినట్లవుతోంది. ఆ దిశలోనే భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగానే.. ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. పాక్ విమానాలను భారత్ గగనతలంలోకి రాకుండా అడ్డుకొంది. అలాగే అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి నిధులు సరఫరా ఆగిపోయేలా భారత్ అడుగులు వేస్తోంది.

## కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకోండి

# - నెల రోజులు మాత్రమే గడువు

మొదటి పేజి తరువాయి

బుధవారం నుంచి (మే 7వ తేదీ) రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. కొత్త కార్డులు జారీ, రేషన్ కార్డులు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. 3.28 లక్షల దరఖాస్తులు రేషన్ కార్డు మార్పు కోసం వచ్చాయని తెలిపారు. నెల పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చు: స్మార్ట్ రేషన్ కార్డు, క్యూ ఆర్ కోడ్?తో జారీ చేస్తామన్నారు. కుటుంబసభ్యుల పేర్లు అన్నీ చక్కగా కనిపించేలా స్మార్ట్ కార్డు జారీ ఉంటుందని మంత్రి వెల్లడించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా రేషన్ తీసుకున్న వివరాలు కనిపించేలా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. ఒక నెల పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే నెల నుంచే స్మార్ట్ కార్డులు: గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. 4.24 కోట్ల మందికి స్మార్ట్ కార్డు జారీ అవుతుందని అన్నారు. జూన్ మాసం నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయన్నారు. ప్రస్తుతం 95 శాతం మేర ఈ-కేవైసీ పూర్తి అయ్యిందని, ఈ-కేవైసీ పూర్తి అయిన వాళ్లు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వాట్సప్



ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు: వాట్సప్ గవర్నెన్స్ ద్వారాను ఈ నెల 12వ తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రేపటికి పూర్తి వివరాలు అందుతాయని తెలిపారు. అకాల వర్షంతో రైతులకు పంట నష్ట పరిహారం అందరికీ అందజేస్తామన్నారు. ఇప్పటి వరకూ 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ది కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడంచారు. రైతులు ఆందోళన చెందొద్దు: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతుల ఆందోళన చెందవద్దని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టరేట్?లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ధాన్యం కొనుగోలుపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులతో చర్చించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశ్చిమగోదావరిలో 7.5 లక్షల టన్నులు ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 5.5 లక్షల టన్నులు కొనుగోలు చేశామని అన్నారు. రైతులకు రూ.1180 కోట్లు జమ చేశామన్నారు. అదనంగా లక్ష టన్నులు కొనుగోలు చేయడానికి అనుమతించామన్నారు. ఏలూరు జిల్లాలో 3.55 లక్షల టన్నులు పుట్టపర్తి అవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 2.20 లక్షల టన్నులు కొనుగోలు చేసి, రైతులకు రూ.487 కోట్లు జమ చేశామని మంత్రి మనోహర్ తెలిపారు. అదనంగా 50 వేల టన్నులు కొనుగోలుకు అనుమతి మంజూరు చేశామని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# తెలంగాణకు 4000 సోలార్ పవర్ ప్లాంట్లు కేటాయించండి..

మొదటి పేజి తరువాయి

నేడు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలిసి మూడు ముఖ్యమైన వినతిపత్రాలు అందజేశారు. దేశంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తూ, అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న తెలంగాణ రాష్ట్రానికి తగు రీతిలో కేంద్రం సహాయ, సహకారాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్పించిన వినతుల వివరాలు ముందే నిర్ణయించిన విధంగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 నుండి 2 ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన కోసం విజ్ఞప్తి ఎంఎన్ఆర్ఈ ముందే నిర్ణయించినట్లుగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి విన్నవించారు. ఎంఎన్ఆర్ఈ ఈఓఐ పీరియడ్ ప్రకారం పునః సమీక్ష అనంతరం కేటాయింపులను 4000 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు తగ్గించి ఇవ్వాలని సమాచారం అందిందని అలా తగ్గించి ఇస్తే రాష్ట్రం నిర్ధారించుకున్న లక్ష్యాల పై తీవ్ర ప్రభావం పడే పరిస్థితులున్నందున కేంద్రం ఆచుతూచి వ్యవహరించాలని కోరారు. పునరుత్పాదక ఇందన రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ఫలితాలను దృష్టిలో వుంచుకుని కేటాయింపులు చేయాలని డిప్యూటీ



సీఎం కేంద్రమంత్రిని కోరారు.

### పిఎం కుసుం కంపోనెంట్ (బి) కింద ఒక లక్ష సౌర పంపు సెట్ల కేటాయింపుల కోసం వినతి

రాష్ట్రంలోని వ్యవసాయరంగానికి సాగునీటి కల్పనకు శాశ్వత పరిష్కారంగా సౌర పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్రం భావిస్తున్నదనీ ఈ నేపథ్యంలో పిఎం కుసుం కంపోనెంట్ బి కింద 1 లక్ష సౌర పంపు సెట్లను స్థాపించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ ను ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. రాష్ట్ర వాటా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. గిరిజనుల సాగు భూముల్లో విద్యుత్ లైన్ల స్థాపనకు అటవీ చట్టాలు ఆటంకంగా వున్నందున ఈ దిశగా కేంద్రం సహృదయంతో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

3. పిఎం కుసుం కంపోనెంట్ సి కింద 2 లక్షల పంపు సెట్ల కేటాయింపు కోసం వినతి

పిఎం కుసుం కంపోనెంట్ సి కింద తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల పంపు సెట్లన కేటాయించాలని ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 28 వ్యవసాయరంగ సాగునీటి అవసరాల కోసం లక్షల పంపు సెట్లు వినియోగంలో వున్నందున సాంప్రదాయ విద్యుత్ రంగం పై భారాన్ని నివారించేందుకు గాను వీటి అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయరంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ వార్షిక పురోగతి రేటును సాధించడంతో పాటు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా అవతరించిన విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైతు భరోసా వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తూ, వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నిబద్ధతతో పనిచేస్తున్న రాష్ట్రానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు చేసేందుకు వీలవుతుందని వివరించారు.

# రేషన్ కార్డులు లేనివారికి శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

రేపటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అనుమతి

క్యూఆర్ కోడ్, ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ కార్డుల జారీ

నెల రోజుల పాటు దరఖాస్తు ప్రక్రియ...

గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు

ఈ నెల 12 నుంచి వాట్సాప్

గవర్నెన్స్ ద్వారా కూడా దరఖాస్తుల స్వీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు లేని వారికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేపటి (మే 7) నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. దీంతో పాటు, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కూడా వీలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డులలో సభ్యుల చేరిక, తొలగింపు, చిరునామా మార్పులు, కార్డుల విభజన వంటి సవరణలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రేషన్ కార్డులలో మార్పుల నిమిత్తం ఇప్పటికే 3.28 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన మార్పులు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా, ప్రభుత్వం జారీ చేయనున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల గురించి మంత్రి వివరిస్తూ, "ఈ కార్డులు క్యూఆర్ కోడ్ సెక్యూరిటీ ఫీచర్‌తో వస్తాయి. గతంలో మాదిరిగా ప్రభుత్వాధినేతల ఫోటోలు లేకుండా, కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నంతోనే ఈ స్మార్ట్ కార్డులను జారీ చేస్తాం" అని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు స్పష్టంగా కనిపించేలా కార్డుల రూపకల్పన ఉంటుందని, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా గత ఆరు నెలల రేషన్ తీసుకున్న వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నెల రోజుల పాటు కొనసాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. అర్హులైన పౌరులు తమ సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయాలను సందర్శించి, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ నెల నుంచి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 95 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందని, ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న వారు కార్డుల్లో మార్పుల కోసం కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ విధానం ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా, దేశంలో ఎక్కడైనా రేషన్ సరుకులు పొందేందుకు వీలు కల్పించినట్లు ఆయన గుర్తుచేశారు.

## ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

అనధికారికంగా రేషన్ డీలర్ ల వద్ద పంపిణీ చేస్తున్న విషయం ఉన్నతాధికారులకు

తెలియచేసిన స్పందించక పోవడం దారుణం

ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది

వైఎస్సార్సీపీ నాయకులు



పులివెందుల అర్బన్ (**కదిలించే వార్త) మే 06 :** పులివెందుల వైఎస్సార్సీపీ నాయకులు పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు మారుతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కార్తీక్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి లు మాట్లాడుతూ పులివెందుల లో ప్రభుత్వం అందించే బియ్యం గింజలు పొందాలంటే కూలీ పనులు చేసుకొనే జీవులకు ఒక్క రోజు కూలీ పోవాల్సిందే అనే విధంగా అధికారులు కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది అని, గతం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఇంటి వద్దకే వెళ్లి ఎండియూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారని, కానీ ప్రస్తుతం పులివెందుల లో పరిస్థితి దారుణంగా తయారయ్యిందని, రేషన్ డీలర్ లు తమకు వచ్చిన స్టాక్ ను ఎండీయూ వాహనదారులకు ఇవ్వకుండా అరకొర గా, సమయ పాలన లేకుండా తూతూ మంత్రంగా తమ అనధికార స్టాక్ పాయింట్ లను రేషన్ షాప్ లగా మార్చుకుని బియ్యం పంపిణీ చేస్తున్నారనీ, కూలీ పనులు చేసుకునే వారు రేషన్ పొందాలంటే కచ్చితంగా ఒక్కరోజు సెలవు తీసుకుని రేషన్ షాప్ ల దగ్గర నిరీక్షించాల్సిందే అని, అసలు రేషన్ షాప్ డీలర్ లకు రేషన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కానీ ఎండీయూ ఆపరేటర్ లను జీతం రాకుండా చేస్తాం అంటూ బెదిరించి ఎండీయూ ఆపరేటర్ లు తమ బయోమెట్రిక్ ద్వారా రేషన్ డీలర్ వద్దే ప్రజల వేలిముద్రలు తీసుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని, రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కనీసం ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం ఇంటి ఇంటికి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపి తరుపున డిమాండ్ చేశారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతిపత్రం



పరకాల (**కదిలించే వార్త) మే 06 :** పరకాల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల సమస్యలపై పెండింగ్ లో ఉన్న ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ కై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని అదే విధంగా పట్టణంలో ఎస్సీ బాయ్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మించాలని పరకాల పట్టణంలో ఉన్న ఎస్ ఎం హెచు హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన మొక్కజొన్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా

ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల (**కదిలించే వార్త) మే 06 :** హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గం మొగిలి చర్ల శివారులో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగి మొక్కజొన్న చేలు, రోడ్డుపై ఆరబోసిన మొక్క జొన్నలు, పొట్టుతో ఉన్న మొక్కజొన్న కంకులు తగులపడ్డాయి. మంగళవారం నష్టపోయిన రైతులను, భారీ అగ్ని ప్రమాదానికి కాలిపోయిన మొక్కజొన్న పంటలను, రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలను రైతులు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్ట పోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెంద వద్దన్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ అక్కమ్మ గార్ల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులు

అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

చిన్ననాటి నుంచి అమ్మవారిని కొలుస్తున్నామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



కూడేరు మండలం, (**కదిలించే వార్త) మే 06 :** ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ అక్కమ్మ గార్ల జాతర మహోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. జాతర మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి కి గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఉరుములు వాయిస్తూ అమ్మవారి ఆలయం వరకు వచ్చారు. అనంతరం అమ్మవారికి వెండి గొడుగులు సమర్పించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశ్రిత, కుమారుడు దగ్గుపాటి మణిహాస్ లు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులందరిని ఎమ్మెల్యే ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. చిన్ననాటి నుంచి అక్కమ్మ అమ్మవారిని





కొలుస్తుంటామని ఇవాళ ఎమ్మెల్యే అయ్యాక జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు ఈ ప్రాంతంపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరుట్లపల్లి మాజీ సర్పంచ్ బోయపాటి శ్రీనివాస్ నాయుడు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు, టిడిపి నాయకులు సింగమనేని రామాంజనేయులు, బోయపాటి అశోక్, సుందర్, బోయపాటి శ్రీధర్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

# అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశం.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం తీసుకువచ్చింది.



పరకాల (**కదిలించే వార్త) మే 06 :** భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాలపల్లి, సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని తెలిపారు. భూ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని, గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీ ల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్

డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,(**కదిలించే వార్త) మే 06 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గౌరవ ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రాంతాలలో ఎక్కడా చెట్లను తొలగించరాదని, న్యాచురల్ గా ఉండాలని, అనవసరమైన ఖర్చులు చేయరాదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనవసర బ్యారికేడ్ లను ఏర్పాటు చేయరాదని, అలాగే సభా ప్రాంగణంలో ఆ గ్రామానికి చెందినవారే ఉండే విధంగా చూడాలని, 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్క నియోజకవర్గ నుండి 10 మంది ఆయకట్టు లబ్ధిదారులు, మొత్తం దాదాపు 3000 మంది మాత్రమే వచ్చేవిధంగా చూడాలని పిడి డిఆర్డిఏ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం, తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని, కూబింగ్ ఆపరేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని, అనుమానితులను గుర్తించాలని, అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలని, అలాగే అవసరం ఉన్నచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన కాన్వాయ్ గుడ్ కండిషన్ వాహనాలను ఏర్పాటుచేసి వాటిని పరిశీలించి సర్టిఫై చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. గుంతకల్, కొనకొండ్ల మీదుగా ఉరవకొండ వచ్చే రోడ్డును ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దారి మళ్లించడం ( డైవర్ట్) చేయడం జరుగుతుందని, దానిని గుంతకల్ నుండి వజ్రకరూరు మీదుగా ఉరవకొండకు చేరుకునే విధంగా చూడాలని తెలిపారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లకు సంబంధించి ఒక టీం వచ్చిందని, వారితో సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలని, అలాగే ఒక తహసీల్దార్ ను లైజాన్ ఆఫీసర్ గా నియమించాలని అనంతపురం వారికి ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద బ్యారికేడ్ ను, టెంట్, టెంపరరీ టాయిలెట్స్ ను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వాటిని పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద వాహనాలు పార్కు చేయుటకు ఆర్అండ్బి ఎస్ఈ మరియు పంచాయతీరాజ్ ఎస్ఈ ఏర్పాట్లు చేసుకోవాలని, హెలిప్యాడ్ వద్ద నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఒక ఏఈ, లైన్మెన్ ను ఆర్అండ్బి ఎస్ఈ వారితో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ వారికి ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రాగునీరు, బయో స్టాయిలెట్స్ ను హెలిప్యాడ్ మరియు సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చూడాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారు ప్రోటోకాల్ అరేంజ్మెంట్స్, బ్లాక్ కమాండోస్, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్, తదితరులకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లను చూసుకోవాలని, శానిటేషన్ పనులను సంబంధించి గుత్తి, గుంతకల్ మున్సిపల్ కమిషనర్లు మరియు డిపిఓ ఇంచార్జిగా ఉంటారని, గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి డిఆర్ఓ మరియు పిజిఆర్ఎస్ తహసీల్దార్ ఇన్చార్జిగా ఉంటారని, చాలామంది ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరుగుతుందని, వారికి సంబంధించి బస చేయడానికి గుంతకల్లులో ఏర్పాట్లను చేయాలని గుంతకల్లు మరియు గుత్తి తహసీల్దార్ లను ఆదేశించారు. అత్యవసర మందులను, అత్యవసర పరికరాలను, డాక్టర్లను, నర్సులను, అంబులెన్సులు, బ్లడ్ డోనర్స్ ను, మెడికల్ టీంలు, పారామెడికల్ స్టాప్, హెలిప్యాడ్ మరియు సభ ప్రాంగణం వద్ద క్యాంపులను, కాన్వాయ్ నందు మెడికల్ వాహనాన్ని, ఇతర చోట్ల 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బందికి హెలిప్యాడ్, కాన్వాయ్, సభా ప్రాంగణం వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన తర్వాత తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి

వైసీపీ నేతలకు స్పష్టం చేసిన ఎస్పీ జగదీష్





అనంతపురం,(**కదిలించే వార్త) మే 06 :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన ముగిశాక తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఎస్పీ జగదీష్ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలకు తెలియజేశారు. గత సార్వత్రిక ఎన్నికల తర్వాత చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లకుండా నిలువరించారు. దీంతో పెద్దారెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో తాడిపత్రికి వెళ్లడానికి లైన్క్లియర్ అయ్యింది. ఐదు వాహనాలకు మించకుండా పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిస్తూ ఈ మేరకు సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్పీ జగదీష్ను కలిసేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు ప్రయత్నించారు. అయితే ఉరవకొండ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలనకు ఎస్పీ జగదీష్ వెళ్లడంతో వీలుకాలేదు. దీంతో మంగళవారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఎస్పీ కార్యాలయానికి వెళ్లి కోర్టు ఉత్తర్వు కాపీలను అడిషనల్ ఎస్పీకి అందజేశారు. ఇదే సమయంలో ఎస్పీ జగదీష్తో వారు మాట్లాడగా సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే ఏర్పాట్లు చేస్తామని ఆయన చెప్పారు. అడిషనల్ ఎస్పీని కలిసిన తర్వాత అనంత, పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము వచ్చినట్లు చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల ఎస్పీని కలవలేకపోయామని, అయితే ముఖ్యమంత్రి పర్యటన ముగిశాక తగిన ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ జగదీష్ చెప్పినట్లు వారు తెలియజేశారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్యూరిటీ ఇచ్చి పెద్దారెడ్డిని తాడిపత్రికి పంపాల్సిన బాధ్యత ఎస్పీపై ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

## సజావుగా ఏపిపిఎస్సి గ్రూప్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, (**కదిలించే వార్త) మే 06 :** ఏపిపిఎస్సి గ్రూప్- మెయిన్స్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న ఏపిపిఎస్సి గ్రూప్- మెయిన్స్ పరీక్షలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. - ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏపిపిఎస్సి గ్రూప్- మెయిన్స్ పరీక్షలు ఈనెల 03 నుండి 09 వరకు ప్రతిరోజు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతోందని, పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరీక్ష కేంద్రానికి 234 మంది అభ్యర్థులను కేటాయించగా, 149 మంది హాజరుకాగా, 85 మంది గైర్హాజరయ్యారు. శ్రీ బాలాజీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రానికి 360 మంది అభ్యర్థులను కేటాయించగా, 232 మంది హాజరుకాగా, 128 మంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, కెఆర్ఆర్సి ఎస్డిసి తిప్పేనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాదర్బార్"లో ప్రజా సమస్యలపై వినతి పత్రాల స్వీకరణ

సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, (**కదిలించే వార్త) మే 06 :** అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలను మంత్రి స్వీకరించారు. - ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలి.



పులివెందుల (**కదిలించే వార్త) మే 06 :** వేంపల్లి: తాళ్ళపల్లి ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమము వైద్యాధికారి డాక్టర్: పృధ్వి కుమార్ రెడ్డి. ఆద్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్:పృధ్వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని డాక్టర్:పృధ్వి కుమార్ రెడ్డి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, మరియు దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలి అని ప్రజలకు గ్రూప్ మీటింగ్ లు పెట్టి, దోమ లార్వాను ప్రజలకు చూపించి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాది. మెదడు వాపు వ్యాది వస్తాయి అని ప్రజలకు తెలియజేయాలి అని సిద్దయ్య అన్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్,షఫీ వున్నిస బేగం. సి.హెచ్.ఓ వెంకటరత్నం, యం.పి.హెచ్.ఈ.ఓ. బాబా ఫక్రుద్దీన్. సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్, పాల్గోన్నారు.



## తొండూరు మండల

# మద్దిలేటి మర్యాదపూర్వకంగా కలిసిన

### టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె మురళి



తొండూరు (**కదిలించే వార్త) మే 06** : తొండూరు మద్దిలేటిని కలిసిన తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిద్దె మురళి. మిద్దె వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండూరు మండలంలో ని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అనంతరం ఎస్సై మద్దిలేటి మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దగా చేసుకోకుండా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటికి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో జంగం బాలు కణంపల్లి జాషువా పాల్గొన్నారు

## అన్నారెడ్డి పేరమ్మ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు



వేముల (**కదిలించే వార్త) మే 06 :** వేముల మండలం చింతల జూటూరు గ్రామానికి చెందిన అన్నారెడ్డి పేరమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు లక్ష్మీరెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి,కుమార్తె శివకుమారి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైద్రాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని , అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం కొరకు కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి ఈ నేత్రదాన బృహత్కార్యం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



## దోమకాటు ఆరోగ్యానికి చేటు

# సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



వేముల (**కదిలించే వార్త) మే 06** :వేముల ప్రాధమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమము లో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, మరియు దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలి అని ప్రజలకు తెలియజేయాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ రెడ్డెమ్మ, సూపర్ వైజర్ రమేష్, విజయలక్ష్మి పాల్గోన్నారు.

## శ్రావణమాసం లోపు గండి

# మూలవిరాట్ దర్శనం కలిపించాలి

### ఆలయ పునః ప్రారంభ పనులు వేగవంతం చేయాలి

### బిజెపి నేత శశి భూషణ్ రెడ్డి



చక్రాయపేట (**కదిలించే వార్త) మే 06 :** గండి క్షేత్రం యొక్క ఆలయ పనులు నాలుగు సంవత్సరాలు దాటిన పూర్తి కావడం లేదని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు మార్క్ ఫెడ్ డైరక్టర్ శశి భూషణ్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన గండి క్షేత్రం లో జరుగుతున్న ఆలయ పుణః నిర్మాణా పనులను బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు.వచ్చే శ్రావణమాసం లోపు ఆలయాన్ని ప్రారంభించి భక్తులకు ఆంజనేయస్వామి మూల విరాట్ దర్శనం కల్పించాలని కోరారు.ఆలయ నిర్మాణానికి నిధులు ఉన్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ఈఓ వెంకటసుబ్బయ్య ను ప్రశ్నించారు.పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి పనులు వేగంగా జరిగేలా చూడాలని కోరారు.బాలలయం లో భక్తులకు దర్శనం కల్పిస్తున్నప్పటికి కొంతమంది భక్తులకు వెలితి గా ఉండటం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఆంజనేయస్వామి భక్తులు మూల విరాట్ ను దర్శించుకుంటే తమ కష్టాలు తీరుతాయి అనే దృఢ నమ్మకం తో భక్తులు వస్తుంటారని అలాంటివారికి స్వామి వారి మూల విరాట్ దర్శనం కలిపించే బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి గాలి హరి ప్రసాద్ ,బీజేపీ నాయకులు సుష్మా,రామచంద్ర రెడ్డి,దొంతూ సుమన్,సునీల్,పవన్ తదితరులు పాల్గొన్నారు

## సుగవాసి పాలకొండ్రాయుడు

# మృతి కాపు జాతికి తీరని లోటు

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లి.. (**కదిలించే వార్త) మే 06 :** కడప జిల్లాలోనే కాకుండా రాయలసీమలో గొప్ప రాజకీయ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని ఆయన మృతి కాపు జాతికి తీరని లోటని జనసేన పార్టీ పులివెందుల నియో జకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు.ఆయన మరణ వార్త విన్న దాసరి రవిశంకర్ రాయ చోటికి బయలు దేరి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సంద ర్భంగా రవిశంకర్ మాట్లా డుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడుగా,రాజంపేట మాజీ ఎంపీగా ,రాయచోటి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన సుగవాసి పాలకొండ్రా యుడు రాయచోటి నియోజ కవర్గ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు. ప్రజా నాయకునిగా,కడప జిల్లా లోనే కాకుండా రాయలసీమ ప్రాంతంలో పేరున్న ముఖ్య నేత పాలకొండ్రా యుడని కొనియాడారు. ముఖ్యంగా జిల్లాలో ఏకైక కాపు నాయ కులుగా జాతి కోసం ఎంతో సేవ చేశారని చెప్పారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి గా పని చేస్తున్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం టి టి డి దేవ స్థానం మాజీ డైరెక్టర్ గా పని చేసిన సుగ వాసి ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాలకొండ్రాయుడు ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని కోరుకుంటు న్నానని చెప్పారు.

# వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదు

సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం,(**కదిలించే వార్త) మే 06 :** వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఉరుములు, పిడుగుపాటు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు :

**చేయవలసినవి..:**

వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట పనులు, కార్యక్రమాలు వీలైనంత వరకు ఆపుకోవలెను. పొలాల్లో పనిచేసే రైతులు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశుకాపరులు, గొర్రెల కాపరులు, సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలి. బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. లేకుంటే రబ్బరు చెప్పులను ధరించి చెవులను మూసుకొని మోకాలిపై కూర్చోవాలి. ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసివేయాలి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండి రక్షణ పొందండి. పిడుగు భాదితుడిని సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను.

**చేయకూడనివి :**

ఉరుములు, మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదు. బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటి పైన ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదు. ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, చార్జ్ ఫోన్లు/మొబైల్స్ వినియోగించరాదు. పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండటం లాంటివి చేయరాదు. మోటరు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ ఫార్మర్స్ కు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలి.

## రాయచూరు మున్నూరుకాపు సంఘం ఎంపీ వద్దిరాజు,

# ఎమ్మెల్యే గంగుల తదితర ప్రముఖులకు ఆహ్వానం



వరంగల్ (**కదిలించే వార్త) మే 06 :** కర్ణాటకలోని రాయచూరుకు చెందిన మున్నూరుకాపు (బలిజ) సమాజం ప్రతి ఏటా జూన్ నెలలో ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగను ఘనంగా జరుపుతుంది. ముంగారు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు, రాయచూరు మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఈ కారా పౌర్ణమి పండుగ ఉత్సవాలు మొదలయ్యాయి. అదేవిధంగా ఏడాది జూన్ 10,11,12వ తేదీలలో ఈ పండుగ రజతోత్సవాలను ఘనంగా జరుపాలని రాయచూరు మున్నూరుకాపు సమాజం నిర్ణయించింది. ఇందులో భాగంగా కర్ణాటకలోని చిక్ బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల నాయకత్వంలో 30మందితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులను కలిసింది. కారా పౌర్ణమి పేరుతో తాము ప్రతి ఏటా రైతుల పండుగను ఘనంగా జరుపుతామని, ఇందులో భాగంగా వచ్చే నెల జూన్ 10,11,12వ తేదీలలో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా ప్రదీప్ ఈశ్వర్, పాపారెడ్డిలు రవిచంద్ర, కమలాకర్ తదితర ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన, కుస్తీ పోటీలు జరుగుతాయని, ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుందని వివరించారు. ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్, మరికల్ పోత సుధీర్ కుమార్, చందు జనార్ధన్, ఊసా రఘు, దుర్గం రవీందర్, చెరుకూరి శేషగిరిరావు,డాక్టర్ పీఏల్ఏన్ పటేల్, తేళ్ల మురళీధర్, బేతి శ్రీధర్, బాపట్ల మురళి తదితర ప్రముఖులను ఆహ్వానించారు. ప్రదీప్ ఈశ్వర్, పాపారెడ్డిల నాయకత్వాన ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులు బీ.నర్సిరెడ్డి,జి.శేఖర్ రెడ్డి, సాయి, వినయ్ రెడ్డి, అమర్ నాథ్, జీ.ప్రతాపరెడ్డి, విజయ్ రాజు,హంపీ రెడ్డి, జీ.నరేష్, జీ.నర్సిరెడ్డి, యు.గోవిందరెడ్డి, దేవరాజ్ రెడ్డి తదితరులకు ఆత్మీయ స్వాగతం లభించింది. రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులను తెలంగాణ మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాలతో ఈ సందర్భంగా సన్మానించారు.

# ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ధర్నా

**-ఫీజులు చెల్లించక పోతే సర్టిఫికెట్ ఇవ్వమని చెప్పిన అధికారులు**

**-రూ లక్షలాది రూపాయలు ఎక్కడి నుండి తేవాలంటున్న విద్యార్థులు**



వేంపల్లె- (**కదిలించే వార్త) మే 06 :** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విద్యార్థులు మంగళవారం ధర్నాకు దిగారు. ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అధికారులు చెప్పిన ఫీజులు తాము చెల్లించాలేమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇడుపులపాయలో నిర్వహించే ఆర్కేవ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు దాదాపు 8 వేల మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెమిష్టర్ 2 పరీక్షలు అయి పోయాయి. 4 రోజుల్లోగా క్యాంపస్ నుండి వెళ్లి పోవాలని విద్యార్థులను అధికారులు సూచించారు. ఈ క్రమంలో క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపిక్కైన విద్యార్థులు తమకు తొందరలో సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరగా ఫీజులు బకాయిలు మొత్తం చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో ఆందోళనకు గురి అయినట్లు విద్యార్థులు తెలిపారు. గత ప్రభుత్వంలో పియుసి 1,2 విద్యార్థులకు రూ 36 వేలు చొప్పున ఏడాదికి రూ 72 వేలు , ఇంజనీరింగ్ 1,2,3,4 విద్యార్థులకు రూ ఏడాదికి రూ 40 వేలు చొప్పున రూ 1.20 వేలు కట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే 2022 వరకు గత ప్రభుత్వం ఫీజు ఫీజు రియంబర్స్ మెంట్ విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలోనే జమ చేసింది. తర్వాత అనివార్య కారణాల వల్ల ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫీజు బకాయిలను కళాశాలకే నేరుగా జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఇంత వరకు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో సర్టిఫికెట్లు కావాలంటే పూర్తి బకాయిలు విద్యార్థులు చెల్లిస్తేనే ఇస్తామని ట్రిపుల్ ఐటీ అధికారులు విద్యార్థులకు చెప్పడంతో ధర్నాకు విద్యార్థులు దిగారు. ధర్న చేస్తున్న విద్యార్థుల వద్దకు పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ వెళ్లి డైరెక్టర్ శెలవులో ఉన్నాడని మీరు ఏదైనా మాట్లాడాలి అనుకొంటే నేడు బుధవారం డైరెక్టర్ ను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి ఏడాది ఎంత బకాయిలు చెల్లించాలని విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఉన్నతాధికారులకు మైయిల్ పంపిన అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని విద్యార్థులు వాపోయారు. ఇప్పుడు ఒక్క సారిగా సర్టిఫికెట్లు కావాలంటే లక్షలాది రూపాయలు చెల్లించమంటే ఎక్కడ నుండి తేవాలని విద్యార్థులు వాపోతున్నారు. ట్రిపుల్ ఐటీలో చదివే విద్యార్థులు అందరూ నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారేనని లక్షలు చెల్లించాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. ఫీజులపై రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి ట్రిపుల్ ఐటిలో చదివిన విద్యార్థులు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు విద్యార్థులు కోరారు.

## పోలీసు పిల్లల సమ్మర్ కోచింగ్

# క్యాంపులో మోరల్స్ ఎథిక్స్ పై తరగతులు



అనంతపురం (**కదిలించే వార్త) మే 06 :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న పోలీసు పిల్లల సమ్మర్ క్యాంపులో మోరల్స్ ఎథిక్స్ అనే అంశంపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర పాల్గొని మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో - అందుకు ఏమి చేయాలో చిన్నారులకు వివరించారు అప్రమత్తంగా ఉండడం, భద్రత కోసం సామాగ్రి ఉంచుకోవడం, ఇతరుల సాయం కోరడం, గట్టిగా అరవడం, అనుచిత స్పర్శను గుర్తించడం, నిర్భయంగా ఉండడం, అనంత శక్తి నీవే అని తెలుసుకోవడం, ప్రతిఘటించడం, మన అనే వారితో బాధను పంచుకోవడం, డయల్ 100 కు లేదా 1098 కు కాల్ చేయడం విధిగా చేయాలని సూచించారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన

# నేపథ్యంలో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం,(**కదిలించే వార్త) మే 06 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, గ్రామసభ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అనంతపురం ఆర్డీవో, ఆర్.అండ్.బి ఎస్ఈలను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ బ్రిడ్జి వద్ద అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈకి సూచించారు. గ్రామసభ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్ ఆర్డీవోని ఆదేశించారు. డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లు శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమం సందర్భంగా తాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం ఆయా శాఖల అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, శ్రీనివాస్, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిఎల్డివోలు లలితా బాయి, విజయలక్ష్మి, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం సహా మున్సిపల్ పట్టణాల్లో

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా డ్రోన్లు ఎగురవేత





అనంతపురం(**కదిలించే వార్త) మే 06 :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో అనంతపురంతో పాటు జిల్లాలోని మున్సిపల్ పట్టణాలలో పోలీసులు డ్రోన్లు ఎగురవేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా డ్రోన్లతో నిఘా వేశారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్క్ చేయకుండా, తోపుడు బండ్లు పెట్టకుండా పరిశీలించి చర్యలు తీసుకున్నారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. వీటితో పాటు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## సమాచార హక్కు చట్టం

# ఆర్టిఐ అవగాహన శిక్షణ తరగతులకు

### హాజరైన జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్



అనంతపురం (**కదిలించే వార్త) మే 06 :** అనంతపురం స్థానిక హౌసింగ్ బోర్డులోని విద్యుత్ కళాక్షేత్రం నందు సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.హెున్నూరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టిఐ యాక్ట్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన మరియు నూతన కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు ఇవ్వడం ఏ హెూన్నూరప్ప అభినందనలు తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు.



కదిలించే వార్త తెలుగు దినపత్రిక
బుధవారం- 07 - మే - 2025

## డాక్టర్ సాకే శైలజ నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన జయరాజ్

### మీసేవ నరసింహ తిరుపాలు, నరసింహ...



గార్లదిన్నె (**కదిలించే వార్త**) **మే 06 :** మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు గాను,శింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ గాను నియమితులైనందుకు గౌరవప్రదంగా ఆయనను కలిసి శాలువా కప్పి,కేక్ కట్ చేసి,పూలమాలతో సన్మానించిన జయరాజ్ (జిల్లా ఆదర్శరైతు), నాయకుడు నర్సింహులు,మీసేవ నర్సింహులు, తూర్పింటి తిరుపాలు,కల్లూరు శర్మాస్ తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి జిల్లాలో విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన వివరాలు



సత్యవేడు (**కదిలించే వార్త**) **మే 06 :** రెండు రోజుల పాటు తిరుపతి జిల్లా లో పర్యటించనున్న నారా లోకేష్ 7-5-25, బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి నారా లోకేష్ చేరుకుంటారు. 5 గంటలకు సత్యవేడులోని విఎంకే కళ్యాణ మండపానికి చేరుకుంటారు. 5.30 కు సత్యవేడు నియోజకవర్గం నారా లోకేష్ ఉత్తమ కార్యకర్తలతో సమావేశం అవుతారు. 6.30 కు సత్యవేడు నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం అవుతారు. 8-5-25, గురువారం ఉదయం 11 గంటలకు శ్రీ సిటీ కి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్.





ధర్మవరం (**కదిలించే వార్త**) **మే 06 :** ధర్మవరం పట్టణంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరు గతంలో టిడిపి పార్టీలో ఉంటూ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ దగ్గర అనుచరుడుగా కొనసాగించేవారు. దీంతో టీడీపీకి బిగ్ షాక్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కనుముక్కల సానే చెన్నారెడ్డి కుమార్తె రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సానే ఉమారాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని పరమేష్ తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పురోగతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, పలువురు పరమేశుకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయండి

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **మే 06 :** వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండల నాయకులు ముసలన్న తోపాటు పలువురు నాయకులు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బియ్యం అక్రమ రవాణా పై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ




గార్లదిన్నె మండలం, (**కదిలించే వార్త**) **మే 06 :** అనంతపురము అనంతపురము ప్రాంతీయ నిఘా, అమలు అధికారి అయిన ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజిలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా, గార్లదిన్నె మండలంలో తలగాసీపల్లి గ్రామం క్రాస్, జాతీయ రహదారి వద్ద వాహన తనిఖీ



చేసి బంగారుపేట, కర్ణాటక రాష్ట్రమునకు అక్రమ రవాణా చేయుచున్న 315(630 బియ్యముతో పాటు -6488 నెంబర్ గల వాహనమును జప్తు చేసి ,1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం శ్రీమతి బి. హరిప్రియ, , తహశీల్దారు కార్యాలయం, గార్లదిన్నె మండలం కి స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితులు 1) చింతయ్య (బియ్యం యజమాని), 2) డ్రైవర్ దూదేకుల అక్బర్ బాష, 3) క్లీనర్ తెలుగు సుబ్బరాయుడు లపై గార్లదిన్నె పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది. అధికారులు: : శ్రీ ఎస్. జమాల్ బాషబీ : శ్రీ టి. రాజశేఖర్బీ శ్రీమతి బి. హరిప్రియ, గార్లదిన్నె మండలం, సిబ్బంది.

# అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకులకు విస్తరిస్తాం

### సర్వజనాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం

### ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### సప్తగిరి క్యాంపర్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే

### స్వచ్ఛంద సంస్థల సహకారం చాలా అవసరమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి










అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త**) **మే 06 :** అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్లతో పాటు వైద్యాధికారులు, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సిడి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితర వాటిని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వాటిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్ల తో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వైద్య ఆరోగ్యశాఖ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిడెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, రవికాంత్ రమణ, రత్నమయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధి హనీఫ్, ఆలంబన జనార్ధన్, కార్పొరేటర్ బాలాంజనేయులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ రాజారావు, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార పార్టీ ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, బండి కాశీ విశ్వనాథ్, సికిందర్, మణికంఠ బాబు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో మెగా సప్లమెంటరి జరపాలి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీకై వినతి

### రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అర్ ఈ ఎఫ్

### హెచ్ రామచంద్ర రాష్ట్ర అధ్యక్షుడు, అర్ పి ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జీవీ ఉజ్వల్




అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 06 :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో మెగా సప్లిమెంటరీ పరీక్షలు జరపాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెషన్ అనిత మేడం కి వినతిపత్రం అందించడం జరిగింది అనేక సంవత్సరాలు ఎదురు చూస్తున్నా ఫెయిల్ అయి వ్యక్తిగత కారణాలవల్ల పరీక్షలు రాయక కోర్స్ కంప్లీట్ కాక చాలా రోజులుగా వేలాదిమంది ఎదురు చూస్తున్నాను కావున మెగా సప్లమెంటరీ పరీక్షలు పెట్టి వీరు అందరికీ అవకాశం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్ట్ లు గతంలో నోటిఫికేషన్లు ఇచ్చి కోర్టు వివాదం కారణంగా దీర్ఘకాలికంగా భర్తీకి నోచుకొని బ్యాక్లాగ్ పోస్టులను కోర్టు సమస్యను పరిష్కరించి వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విసి కి వినతిపత్రం సమర్పించారు.

## అద్దెకు గదులు బహిరంగ వేలం

### పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల (**కదిలించే వార్త**) **మే 06:** పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న షాపు రూములను అద్దెకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 8న ఉదయం మున్సిపల్ కార్యాలయంలో 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తిగల వారు 8వ తేదీ 10- 30 నిమిషాల లోపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొనవలని అయన తెలిపారు. బహిరంగ వేలము నందు పాల్గొనదలచిన అభ్యర్థులు పురపాలక సంఘ కార్యాలయం నందు రూ 100 చెల్లించి దరఖాస్తు పొందవలెను అయన తెలిపారు. బహిరంగ వేలము నందు ఆసక్తి గల అభ్యర్థులు నియమ నిబంధనలు,ఖాళీ గా వున్న షాప్ రూముల వివరములు తెలుసుకొనుట కొరకు ఆఫీసు పనివేళల యందు ఉ. 10.00 గం. ల నుండి సా. 5.00 గం. ల వరకు సంబంధిత రెవెన్యూశాఖ నందు రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ను సంప్రదించాలని అయన తెలిపారు.

## గ్రంథాలయంలోని విలువైన పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి

### -గ్రంథాలయ అధికారిని రాధా రాణి



కూడేరు (**కదిలించే వార్త**) **మే 06:** గ్రంథాలయంలోని విలువైన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కూడేరు గ్రంథాలయం అధికారిణి రాధా రాణి సూచించారు .గ్రంథాలయ సమ్మర్ క్యాంపు లో భాగంగా మంగళవారం కూడేరులోని గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని రాధా రాణి మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీతత్వ పరీక్షలకు ,జనరల్ నాలెడ్జ్, ఇతర పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వసంత, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుపై అధికారుల మెరుపు దాడి

### బయటపడ్డ అవినీతి బాగోతం



శ్రీ సత్యసాయి జిల్లా, (**కదిలించే వార్త**) **మే 06:** అనంతపురము ప్రాంతీయ నిఘా, అమలు అధికారి అయిన శ్రీ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలోని ఈ క్రింది చౌకధాన్యపు దుకాణాము పై ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగినది.

**1) షాప్ నెం:-1243007, గాండ్లపెంట గ్రామం మరియు మండలం**

డీలర్ పేరు: - పి. పీరా సాహెబ్, తండ్రి లేట్ నన్నే సాహెబ్ పై రేషన్ షాపులో పుస్తక మరియు భౌతిక నిల్వల లో నిత్యావసరాల చట్ట ప్రకారం ఉండవలసిన వాటికన్నా ఎక్కువ వ్యత్యాసాలను గుర్తించడం జరిగినది. ఎక్కువ వ్యత్యాసములు ఉండుట 1955 ప్రకారం నేరము. కనుక భౌతిక నిల్వలను జప్తు చేసి స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించి, , 1955 మేరకు 6 కేసు నమోదు చేయించడమైనది. అధికారులు: : శ్రీ కే. శ్రీనివాసులుబీ శ్రీ జే.వాసు ప్రకాష్, శ్రీ కే. అశోక చక్రవర్తి, , గాండ్లపెంట మండలం సిబ్బంది.

## సజావుగా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు

### డిఆర్ఓ విజయ సారథి



పుట్టపర్తి. (**కదిలించే వార్త**) **మే 06:** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , సయ్యద్ మౌలా, డి.ఎస్.పి, విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మే నెల 12వ తేదీ నుండి జరగబోవు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులు సక్రంగా నిర్వర్తించాలని తెలిపారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీ సయ్యద్ మౌలా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉదయం 36 సెంటర్ ల యందు, మధ్యాహ్నం 22 సెంటర్ల యందు పరీక్షలు జరుగును. 20 పోలీస్ స్టేషన్ల యందు ప్రశ్నాపత్రాల నిలువ చేయబడుతున్నాయి. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిటింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ మెంబర్లుగా శ్రీ రామరాజు, శ్రీ చెన్నకేశవ ప్రసాద్ మరియు శ్రీనివాసులు నియమించబడ్డారు. డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జిగా శ్రీ వెంకటేశ్వర ప్రసాద్ నియమించబడ్డారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీటి, ఫస్ట్ సెంటర్, పరీక్షల సమయంలో ఎ విద్యార్థి కూడా సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదు, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవు, పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ ఉండే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్, లేబర్ అధికారి సూర్యనారాయణ, విద్యాశాఖ అధికారి లింగన్న, పోస్టల్ శాఖ అధికారి విజయ్, రవాణాశాఖ అధికారి హీనయతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటీ ను కాపాడుకుందాం

### సమన్వయకర్త రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు



అనంతపురం (**కదిలించే వార్త**) **మే 06:** అనంతపురం జిల్లాలో ఐదు దశాబ్దాలకు పైబడి ప్రభుత్వాలకు దీటుగా బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో చేయూతనిస్తున్న ఆర్.డి. టి ను కాపాడుకుందాం అని కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి నేత ఉమామహేశ్వర నాయుడు పిలుపునిచ్చారు. 06-05-2025 న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, బోయ తిప్పేస్వామి లతో కలిసి మాదినేని ఉమామహేశ్వర నాయుడు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు దశాబ్దాల పాటు కరువు జిల్లా ఆయన అనంతపురం కు ప్రభుత్వాలతో దీటుగా పేద ప్రజలకు కావలసిన అవసరాలను తీరుస్తున్న ఆర్డిటి సమస్త యొక్క ఎఫ్.సి.ఆర్.ఎ రెన్యువల్ చేయకపోవడాన్ని ఆయన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా పరిగణించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్లో త్రిబుల్ ఇంజన్ సర్కారు ఉందని కూటమి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయడం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేసి ఆర్డిటి కోసం ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయండి

### డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో గృహ నిర్మాణ పనులపై సమీక్షించాలి

### జిల్లాలో గృహాల పురోగతిని నిర్ధారించడానికి మరియు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించడానికి సంబంధిత అధికారులతో హౌసింగ్ పీడీ సమీక్ష సమావేశాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,(**కదిలించే వార్త**) **మే 06:** గృహనిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయండి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు గృహ నిర్మాణ పనులకు సంబంధించి పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, హౌసింగ్ డిఇలు, ఈ ఈలు, ఏ ఈ ఈ, సి ఎల్ టి సి అధికారుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్లో సామూహిక 'గృహప్రవేశం' నిర్వహించి, మూడు లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలనే ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రణాళికను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు జిల్లాలో జూన్ 12 తేదీ నాటికి 10 368 ఇళ్లు పూర్తి చేయాలి, వాటిలో 7020 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదు. గృహనిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణానికి వేసవి అనుకూలంగా ఉన్నందున వారి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఈ ఈ లు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు మండల స్థాయిలో కూడా సంబంధిత మండల అధికారులుఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మాణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్లు లోడింగ్ అండ్ అన్లోడింగ్ టెండర్ స్టోర్ సొసైటీ హమాలీకె ఇవ్వాలి

## ఎస్ నాగేంద్ర కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి




అనంతపురం (కదిలించే వార్త) మే 06: అనంతపురం ఎలక్ట్రిసిటీ సూపర్డెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద స్టోర్ హమాలీ కార్మికులు ట్రాన్స్ఫార్మర్ లోడింగ్ అన్ లోడింగ్ హమాలీల సొసైటీ ఇవ్వాలని రెండు రోజులగా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు ఈ ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్, నగర కార్యదర్శి ముత్తుజ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నబి రసూల్, మారుతి కుమార్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు మహబూబ్ బాషా వీరి ధర్నాకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపర్డెంట్ ఇంజనీర్ కార్యాలయం నందు స్టోర్ హమాలీలుగా 14 సంవత్సరముల నుండి వీరు తక్కువ వేతనాలు, తీసుకుంటూ నిత్యం ప్రమాదంతో కూడుకున్న పనులు చేస్తున్నారు.ట్రాన్స్ఫార్మర్ల లోడింగ్ అండ్ అన్లోడింగ్ వీరందరూ కష్టపడి ఇప్పటివరకు ఎటువంటి సమస్య లేకుండా పనిచేస్తున్నారు . రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో స్టోర్ హమాలీలు సొసైటీలు ఏర్పాటు చేసుకొని అన్ని జిల్లాలలో వారికే టెండర్ల ద్వారా కార్మికుల సొసైటీలకు పనులు అప్పగిస్తున్నారు. 2024 సంవత్సరంలో అనంతపురం జిల్లాలో కొందరు బయట కాంట్రాక్టర్లు లోడింగ్ మరియు అన్లోడింగ్ కు సంబంధించిన ఎస్ ఎస్ ఆర్ రేట్ల కంటే తక్కువ లెస్ కు టెండర్ వేయడం వలన గతంలో వస్తున్న ఆదాయం కంటే తక్కువ వేతనం తీసుకోవడం జరిగింది. దీనివలన వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉంది. థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు రావడం వల్ల కనీస వేతనాలు ఇవరు,ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ అమలు చేయడం లేదు. శ్రమ హమాలీలది ఎటువంటి శ్రమ లేకుండా ఆదాయం మాత్రం కాంట్రాక్టర్ కు లాభం, రాజకీయ జోక్యంతో కొత్త టెండర్ ద్వారా తాడు పార్టీ కాంట్రాక్టర్ వచ్చే అవకాశం ఉందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు, ప్రస్తుతం అన్ని జిల్లాల్లో కార్మికులు ఏర్పాటు చేసుకున్న సొసైటీకి పనులు అప్పగించారు తమరు కూడా హమాలీ సొసైటీకి అప్పజెప్పాలని ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ని సిఐటియు నాయకులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హమాలీ కార్మిక యూనియన్ నాయకులు షామీర్ భాష గంగాధర్, హాజీ వలి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్షలతో అనేక ప్రయోజనాలు



కూడేరు (కదిలించే వార్త) మే 06: మట్టి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చుని డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి యశోద కార్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నిర్మల రెడ్డి ఏవో విజయ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం కూడేరు మండలం ముద్దలాపురంలో డిజిటల్ గ్రీన్ మరియు కార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వశక్తి రైతు సంఘంలోని రైతులకు మట్టి పరీక్షలు పైన అవగాహన కార్యక్రమము నిర్వహించారు. రైతులు తెచ్చిన మట్టి నమూనాను పరీక్షించి డిజిటల్ గ్రీన్ స్వచ్ఛంద సంస్థ వారు వెంటనే రైతులకు భూసార పరీక్ష ఫలితాల సర్టిఫికెట్ ను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని తద్వారా పంటలకు పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. రైతులు స్మార్ట్ ఫోన్లో ఫార్మర్ చాట్ యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారు తెలియజేశారు తద్వారా పంటలకు సోకే తెగుళ్ళు, మార్కెటింగ్ సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ నక్షీన, సంఘము అధ్యక్షుడు బొజ్జన్న, కార్యదర్శి హంపమ్మ, సంఘ సభ్యులు, సిబ్బంది బాస్కర్, రామాంజి అశోక్, శేషాద్రి, డేటా ఆపరేటర్ సీతమ్మ అమర్నాథ్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ




కడప (కదిలించే వార్త) మే 06: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, సీడాప్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కడప శిక్షణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డీడీయూ-జీకేవై పథకం ద్వారా జూనియర్ సాఫ్ట్‌వేర్ వెబ్ డెవలపర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్కింగ్, బ్యూటీ థెరపీ కోర్సులలో నాలుగు నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, కంప్యూటర్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్ శిక్షణ కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్ తో పాటు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హతకు అనుగుణంగా కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ పేద కుటుంబాల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు లింక్ ద్వారా వెంటనే నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 9063082227, 9966448807 నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం

## నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) మే 06: నగరంలో అన్ని మతాల స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు .నగరంలోని స్మశానవాటికకు రూ.67 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,కమిషనర్ బాలస్వామి ,ముత్యఫర్ షకీల్ షఫీ లతో కలిసి మేయర్ మహమ్మద్ వసీం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ స్మశానవాటికల సమస్యలపై స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని,అన్ని స్మశానవాటికల శుభ్రతతో పాటు 15 లక్షలతో లైట్లు ఏర్పాటు చేశామన్నారు.నవోదయ కాలనీ స్మశానవాటికలో రూ.43 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం,హెచ్ ఎల్ సి కెనాల్ స్మశానవాటికకు రూ.43 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని రీతిలో ప్రతి యేటా స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు.



.స్మశానవాటికలలో అంతర్గత రహదారుల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ల పండుగలకు స్మశాన వాటికల్లో శుభ్రత, లైటింగ్, తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నామని .తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషన్,కో ఆప్షన్ సభ్యులు శంతు ద్దీన్,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాకక్ ఫర్ రిజ్వాన్ ,వైసీపీ నాయకులు మహబూబ్ బాషా,దాదా ఖలందర్,గుల్జార్ పీర్ బాషా,ఖాదర్,హుస్సేన్ పీరా,రవీంద్రారెడ్డి, ఆసిఫ్,రఫీ,చాంద్ బాషా,రియాజ్,కార్మిక శీనాతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీ మద్దిలేటి ని మర్యాదపూర్వకంగా కలిసి టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దె మురళి



కడప (కదిలించే వార్త) మే 06: తొండూరు మండలం ఎస్పై నూతనంగా బాధ్యతలు చేపట్టిన మద్దిలేటి ని తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిద్దె మురళి, మిద్దె వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండూరు మండలంలో ని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అనంతరం ఎస్పై మద్దిలేటి మాట్లాడుతూ గ్రామాలలో ఏ చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దగా చేసుకోకుండా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటికి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని ఎస్పై తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం బాలు, కణంపల్లి జాషువా పాల్గొన్నారు.

# కుల గణన బిల్లు ఆమోదానికి పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలి

## – రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్



అనంతపురం, (కదిలించే వార్త) మే 06: భారతదేశ సామాజిక రాజకీయ దృశ్యాన్ని పునర్నిర్వచించేందుకు రాబోయే జాతీయ జనాభా గణనలో కుల ఆధారిత గణనను చేర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం బడుగు బలహీన వర్గాలకు సంతోషదాయకం అని ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా హెచ్. రామచంద్ర తెలిపారు. భారతదేశంలో కులం అత్యంత ప్రభావవంతమైన సామాజిక నిర్మాణాలలో ఒకటిగా ఉంది, కానీ కుల జనాభాపై సమగ్ర డేటా దాదాపు ఒక శతాబ్దం గా లేదు అని వాపోయారు. జనాభా గణన 1951 నుంచి షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలపై డేటాను సేకరిస్తూనే ఉన్నప్పటికీ, ఇతర వెనుకబడిన తరగతులు మరియు ఇతర కుల సమూహాలపై సమాచారం అధికారికంగా నమోదు చేయబడలేదు. ఇలాంటి డేటా లేకపోవడం వలన ప్రభావవంతమైన విధాన రూపకల్పన, వనరులు, రిజర్వేషన్ల సమాన పంపిణీకి ఆటంకం కలిగించిందని సామజిక శాస్త్రవేత్తలు మేధావులు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని విలేఖరుల సమావేశంలో తెలిపారు. ప్రజా సైన్స్ వేదిక అధ్యక్షుడు డా ముచ్చుకోట సురేష్ బాబు మాట్లాడుతూ భారతదేశ జనాభా గణన ఇప్పటికే వయస్సు, లింగం, విద్య, మతం వృత్తి వంటి పారామితులపై సమాచారాన్ని సేకరిస్తుంది. ఓబిసిలు ఇతర కుల సమూహాల కోసం ఒక కాలమ్‌ను జోడించడంతో ఓబీసీలు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది అని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు అలాగే భారతదేశ విభజనకు ముందు చివరి కుల ఆధారిత జనాభా గణన 1931లో జరిగింది. స్వాతంత్ర్యం తర్వాత, ఎస్సిలు ఎస్టీలు తప్ప, కుల గణన ను తొలగించారు. 2011లో, యుపిఏ ప్రభుత్వం సామాజిక-ఆర్థిక కుల గణన నిర్వహించింది, కానీ డేటా ఖచ్చితత్వం లేకపోవడం, అంతర్గత వ్యత్యాసాలపై ఆందోళనల కారణంగా కుల డేటాను విడుదల చేయలేదు. 2011 డేటాను విశ్లేషించడానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2015లో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసినప్పటికీ, ఫలితాలు వెలుగులోకి రాలేదు అని తెలిపారు. పరిపాలనా సంక్లిష్టత, సామాజిక సున్నితత్వాన్ని పేర్కొంటూ, కేంద్రం సంవత్సరాలుగా కుల గణన కోసం పెరుగుతున్న డిమాండ్లు ప్రతిఘటించింది. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ప్రకటన ఒక ముఖ్యమైన విధాన మార్పును సూచిస్తుందని ఆర్పిఎస్ యువ నాయకులు జీ. వి. ఉజ్వల్ తెలిపారు. సామాజిక అసమానతను నివారించడానికి ఇది పారదర్శకంగా, నిర్మాణాత్మక పద్ధతిలో జరుగుతుంది అని నొక్కి చెప్పారు. ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం, ఇది సమానమైన, లక్ష్యంగా చేసుకున్న సంక్షేమ విధానాలు రూపొందించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. బీహార్‌తో సహా కీలకమైన రాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్నందున, ప్రతిపక్షాల కుల-కేంద్రీకృత ప్రచారాల పెరుగుతున్న ప్రభావాన్ని ఎదుర్కోవాలని బీజేపీ భావిస్తోందని అన్నారు . వెనుకబడిన వర్గాలు జనాభాలో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఉన్నారని బీహార్ రాష్ట్ర సర్వే వెల్లడించింది. కుల గణన కు పక్క రాష్ట్రాలైన కర్ణాటక తెలంగాణ ముందంజలో ఉన్నాయని అలాగే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలుకొని ఇప్పటివరకు దేశమంతా సమగ్ర కుల గణన చేపట్టాలని ఎన్నో సార్లు పార్లమెంటులో మాట్లాడారని సేవాదళ్ ప్రతినిధి బాయినేని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సమగ్ర కుల గణన కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని వక్తలు పిలుపునిచ్చారు.

# 2029 నాటికి రాయలసీమ శుభవార్త... త్వరలో ఎవరు అడ్డు వచ్చిన సీమ ఏర్పాటు తద్యం...

## రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడప (కదిలించే వార్త) మే 06: రాయలసీమ వాసులకు 2029లో శుభవార్త రానున్నదని ఎవరు అడ్డుపడిన రాయలసీమ రాష్ట్రం ఏర్పాటు తధ్యమని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి జోష్యం చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమను 2029 సంవత్సరము ముగిసేలోపల ఏర్పాటు చేయడమ తధ్యం లేక 1951 నాటి అప్పటి మద్రాసు రాష్ట్రంలో పున్నటువంటి, కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు, కృష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్ కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ప్రాంతంగా ఆమోదించి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అది కూడా 2029 లోగా ల ఏర్పాటు చేస్తామని తీర్మానం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ననుసరించి 12 జిల్లాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా పార్లమెంట్ సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి తీర్మానం చేసి ఈ ప్రాంత ప్రజల మనోభావాన్ని గౌరవించాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం 3 కొత్త రాష్ట్ర ఏరాటు లేదా ప్రస్తుతము వున్న రాష్ట్రాలలో, ప్రాంతాలలో మార్పులు, చేర్పులు, సరిహద్దులలో మార్పులు, పేర్లలో మార్పుకు సంబంధించిన అంశంపై ఎవరికి అధికారం వుందో వివరిస్తుందన్నారు. పార్లమెంటు చట్టం ద్వారా ప్రస్తుతం వున్న రాష్ట్రంలోని ఒక ప్రాంతాన్ని వేరుచేసి గాని, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలను కలిపిగాని, ఒక రాష్ట్రం భూ భాగానికి మరో ప్రాంతాన్ని కలిపి గాని కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చునన్నారు. కోస్తాంధ్ర, తెలంగాణ కంటే కూడా రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడివుంది, రాష్ట్ర విభజన కోసం వేసిన శ్రీకృష్ణ కమిటీ కూడా ఇదే పేర్కొన్నదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణా విడిపోయాక కొద్దిపాటి మార్పులు, చేర్పులతో పాత ఆంధ్ర రాష్ట్రమే ఆంధ్రప్రదేశ్ యిప్పుడు మిగిలిపోయిందని, అదే అన్యాయం యిప్పటికీ కొనసాగుతుందన్నారు. కర్నూలులో వున్న రాజధాని కోస్తా జిల్లాలకు వెళ్ళిపోయిందని హైకోర్టు అక్కడికే, ఎయిమ్స్ అక్కడికే, వ్యవసాయ విశ్వవిద్యాలయం అక్కడికే, ఇండస్ట్రియల్ కారిడార్ అక్కడికె తరలించారన్నారు. రాయలసీమ వాసులు ఋతుపవనాలకే కాదు, తరతరాలుగా పాలకులకు కూడా సవతి బిడ్డలయ్యారని, ఈ అన్యాయం ఇలాగే కొనసాగితే రాయలసీమ భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. కళ్ళలో ఇంకా నీరు ఇంకకుండా వుంటే, గుండె తడి ఆరకుండా వుంటే రండి, రాయలసీమ భవిష్యత్తు గురించి చర్చిస్తాము, ఏం చేయాలో ఆలోచిద్దామని, మన వాణి ఏమిటో ముక్తకంఠంతో వినిపిస్తామన్నారు.టేని పక్షంలో ప్రాణ త్యాగానికైనా సిద్ధమన్నారు. రాయలసీమ రాష్ట్ర సాధన కోసం సీమ ప్రజలుముసుగు తీసే వీరులై పోరాటానికి రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిందంటే ఈ కొంచెం మాట అభివృద్ధికి బాటగా మారుతుందని తెలియజేశారు. అలాగే రాయలసీమ వాణి వినిపిస్తామని, ఢిల్లీ పీఠం దద్దరిల్లేలా మహా స్వరంతో పాలికేక వేస్తామని, ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర సాధనకు ఉద్యమిస్తామని, 2029 కల్లా సువర్ణ రాయలసీమను సాధిస్తామన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న చైతన్య విద్యాసంస్థలు

పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా??

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్న చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట ధర్నా





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 06: అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్ట్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయుడు కుల్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, ఒకటవ తరగతికి 9,000 నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములో దంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు,, ప్రభుత్వ నిర్ణయించిన గ్రూపులు పెట్టకుండా టెక్నో సి బ్యాచ్ ఐఐటీ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకి ఒక ఫీజు నిర్ణయించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు, జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు, ముందస్తు అడ్మిషన్ల పుస్తకాల వ్యాపారం అనుమతులు లేని విద్యా సంస్థలపై డీఈవో తక్షణమే ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల చేస్తున్న విద్యా దోపిడీ ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ బేర్కర్ నరసింహ యాదవ్ వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమామహేష్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ ప్రవీణ్ ఆశిష్ సుభియాను గణేష్ కెవిఆర్ బాబు తరుణ్ వరుణ్ కార్తీక్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలకు స్వర్ణయుగం

నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



కర్నూలు, (కదిలించే వార్త) మే 06: కర్నూలు :- మన ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత %ం% జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు... మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 %మీఎంజ% పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేనేత సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు.. గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు... మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు



దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని చెప్పారన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు పరుస్తున్నామన్నారు... అంతే కాకుండా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నెల ఒక్కొక్క చోట ఎగ్జిబిషన్ లను ఏర్పాటు చేసి వారికి సౌకర్యంగా అన్ని సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల రాష్ట్రానికి చాలా క్లస్టర్లు మంజూరు చేసి రూ.348 కోట్లు కేటాయించారన్నారు. .చేనేతలకు లేటెస్ట్ డిజైన్ల శిక్షణ ఇచ్చేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేయబోతున్నాము, ఎమ్మిగనూరు లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. ఫ్రేమ్ లూమ్స్ కావాలనుకునే వారందరికీ వారికి అర్హత ప్రకారం 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్ లూమ్స్ కూడా చేనేతలకు ఇస్తామన్నారు... ఇచ్చిన హామీ మేరకు థ్రిఫ్ట్ ఫండ్ కూడా 5



కోట్ల రూపాయలు అందచేస్తామన్నారు..అంతేకాకుండా విశాఖలో 172 కోట్ల రూపాయలతో నిర్మించిన యూనిటీ మాల్ ను కూడా ప్రధానమంత్రి గారు ప్రారంభించారన్నారు.. అందులో మన చేనేతలు తయారుచేసిన వస్త్రాల ఎగ్జిబిషన్ లో నిరంతరంగా పెట్టుకో వచ్చునన్నారు.. ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో



చేనేతలకు హెల్త్ పాలసీ కూడా ఇవ్వబోతున్నామన్నారు... అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు పెన్షన్ కూడా పెంచామన్నారు... మెగా టెక్స్టైల్ పార్క్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు... 25 ఎకరాల్లో ఎమ్ఎస్ఎంఈ పార్క్ మిగతా భూమిలో ఇండస్ట్రియల్ టెక్స్టైల్ పార్క్ తీసుకొని వచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.... ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచామని, న్యా క్యాండిల్ లు ప్రారంభించామని, దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని, ఉచిత ఇసుక అందిస్తామని మంత్రి తెలిపారు. పల్లె పండుగ ద్వారా రోడ్ల మీద గుంతలను పూడ్చామన్నారు.. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలు కు హై కోర్టు బెంచ్ తీసుకొని వస్తున్నామని, అదే విధంగా గ్రీన్ హబ్ ను కూడా తీసుకొని వస్తున్నామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.

# నిత్యవసర సరుకులు బియ్యం వితరణ



కడప (కదిలించే వార్త) మే 06: శ్రీ వెంకటలక్ష్మి చార్బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాజీపేట మన్నా చర్చి పాస్టర్ తిమోతి బాబు వర్ధంతి సందర్భంగా కడప నగరంలో నివసించే ఒక పేద కుటుంబానికి చెందిన మహిళి రోగి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న సందర్భంలో శ్రీ వెంకటలక్ష్మి చారిబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిని మంగళవారం సంప్రదించడం జరిగింది. ఆయన స్పందించి ఆ రోగి మహిళకు నిత్యవసర సరుకులు బియ్యము వితరణ చేయడం పాస్టర్ తిమోతి బ్రతికున్నప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశాడని ఆయన మరణించిన తర్వాత కూడా జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలని చైర్మన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ సందడి అమర్నాథ్ రెడ్డి, ప్రెసిడెంట్ రమణ, రామచంద్ర, వెంకట్, టీ మనోజ్ కుమార్ రెడ్డి,దంపతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవి రెడ్డి వ్యవహార శైలి పై తీవ్రస్థాయిలో ధ్వజం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి



కడప (కదిలించే వార్త) మే 06: ఎమ్మెల్యే మాధవి రెడ్డి వ్యవహార శైలి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నికచ్చిగా వార్తలు రాస్తూ, ప్రజలకు మీ అవినీతి అక్రమాలు బయట పెడుతుంటే విమర్శలు చేయడం దారుణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జై చంద్ర రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీపై అన్ని వార్తా పత్రికల్లో, టీవీ చానెల్స్ లో కథనాలు వస్తున్నాయి. మీడియాపై ఎమ్మెల్యే మాధవి రెడ్డి విమర్శలను ఖండిస్తున్నామన్నారు. కడప ప్రజలకు మీరు చేస్తున్న అక్రమాలు ఒక్కోటి బయట పడుతున్నాయి అని ఎమ్మెల్యే మాధవి భయపడుతున్నారు. మీరు చేస్తున్న తప్పులు ఎత్తి చూపితే నిరాధార ఆరోపణలు తగవు. ఆరోపణలు చేసే ముందు తెలుసుకుని విమర్శలు చేస్తే బాగుంటుందని హితవు పలికారు.చెరువు భూమిలో వెంచర్లు వేస్తున్నారని స్థానికులే ఫిర్యాదు చేశారు. బాత్ కడుపు చెరువు బఫర్ జోన్ ఉన్న భూమిలో 300 ట్రిప్పుల గ్రావెల్ ఎక్కడి నుండి తీసుకుని వచ్చారని ప్రశ్నించారు. అప్పటికప్పుడు అంత పెద్ద ఎత్తున గ్రావెల్ ఎక్కడ దొరికింది, ఎవరు మీ పర్మిషన్ లేకుండా తోలారని మేము మిమ్మల్ని అడుగుతున్నాము. కడప నగరంలో ఎమ్మెల్యే అనుచరులు బహిరంగంగా అవినీతికి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. కడప నగరంలో ఎక్కడ చూసినా బిల్డింగ్ యజమానులు దగ్గర లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. మీ అనుచరులను అదుపులో పెట్టుకోలేక మీడియా పై అక్కసు కక్కడం దారుణమన్నారు. మహానాడు సభను మీరు చెప్పిన స్థలంలో పెట్టలేదన్న అక్కసతో ఇలా మాట్లాడడం తగదన్నారు. నిన్న సోషల్ మీడియాలో ఎమ్మెల్యే అనుచరుడు అంటూ ఒక వ్యక్తిని ఐదు లక్షల ఇవ్వమని డిమాండ్ చేశారన్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలు మీకు కనబడలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, కార్పొరేటర్ శ్రీరంజన్ రెడ్డి, శంకరాపురం సింధు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం ద్వారా బాలికల

# సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ..

పెనుకొండ, (కదిలించే వార్త) మే 06: పెనుకొండ : కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ పట్టణంలోని కార్యాలయం నందు గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులు కు అన్నప్రాసన చేసిన మంత్రి





సవితమ్మ. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని మంత్రి తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్ లు కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు."ఈ కార్యక్రమంలో ,మున్సిపల్ కమిషనర్ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంది మరియు మహిళ పోలీసులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్ చేసిన సేవలు మరువలేనివి

# ఆయన లేని లోటు తీర్చలేనిది మాజీ మంత్రి



పుట్టపర్తి (కదిలించే వార్త) మే 06: ఎర్రవంకపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మందల గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి 2 గంటల సమయంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాస్పిటల్ కి వెళ్లి గోపాల్ పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీకి గోపాల్ చేసిన సేవలు మరువలేనివని ఆయన లేని లోటు తీర్చలేనిది మాజీ మంత్రి అన్నారు.



# హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు

అనంతపురం (కదిలించే వార్త) మే 06: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, పాలకొల్లు శాసనసభ్యులు, డాక్టర్ నిమ్మల రామానాయుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విలసిల్లుతూ.. ప్రజలకు ఇలాగే సేవలందించాలని, రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలుఅధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# భేష్..సవితమ్మ మరోసారి మానవత్వాన్ని చూపారు



డోన్/కర్నూలు, (కదిలించే వార్త) మే 06: డోన్/కర్నూలు : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మరోసారి మానవత్వాన్ని చూపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యాన్ డ్రైవర్, క్లీనర్ కు దగ్గరుండి ప్రాథమిక వైద్యమందించి, సపర్యలు చేయించారు. 108 వాహనానికి ఫోన్ చేసి, క్షతగాత్రులను తరలించారు. మంత్రి సవిత సహాయక చర్యలను స్థానికులు, వాహనదారులు కొనియాడారు. మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత డోన్ లో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని పెనుకొండకు తిరిగి పయనమయ్యారు. అదే సమయంలో డోన్ సమీపంలో బుచ్చయ్యగారిపల్లె నుంచి హైదరాబాద్ కు మామిడి కాయల లోడ్ తో వెళుతున్న వ్యాన్ ఓబిలాపురం సమీపంలో టైర్ పేలిపోవడంతో బోల్తా పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ కు గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న మంత్రి సవిత...తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రులను పరామర్శించారు. 108 వాహనంలో వచ్చేలోగా, తన కాన్వాయ్ లో ఉన్న ప్రథమ చికిత్స కిట్ తో క్షతగాత్రులకు తన సిబ్బందితో వైద్య సాయమందించారు. డోన్ ప్రభుత్వాసుపత్రి వైద్యులతో మాట్లాడి, మెరుగైన వైద్యమందించాలని మంత్రి ఆదేశించారు. స్వల్ప గాయాలయ్యాయని, ప్రమాదం ఏమీ లేదని క్షతగాత్రులను ఓదార్చి విజయవాడకు మంత్రి సవిత పయనమయ్యారు. ప్రమాదం జరిగిన విషయాన్ని గుర్తించిన వెంటనే, కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించిన మంత్రి సవితపై స్థానికులు, వాహనదారులు ప్రశంసలు కురిపించారు.



# బడుగుల బంధువు కాదు.. బరువు



బడుగు, బలహీన వర్గాల పోరాటానికి, ఆకాంక్షలకు కులగణన రూపంలో పాక్షిక విజయం లభించింది. ఎవరు ఎంతో వారికంత అన్న న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఈ దేశంలోని బహుజనులు దశాబ్దాల నుంచి గళమెత్తుతున్నారు, ఉద్యమిస్తున్నారు. ఏ రాజకీయ ప్రయోజనాల కోసమైతేనేమీ ఎట్టకేలకు కులగణనకు కేంద్రం ఒప్పుకోవడం బీసీలు సాధించిన చరిత్రాత్మక విజయమే. అయితే ఈ గెలుపును తమ ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్, బీజేపీలు ఆడుతున్న క్రెడిట్ గేమ్‌ను, పడుతున్న తాపత్రయాన్ని చూస్తుంటే నవ్వొస్తున్నది. అగ్రవర్ణాల ప్రయోజనాలే పరమావధిగా ఉన్న ఈ రెండు జాతీయ పార్టీలకు బహుజనుల పట్ల కొత్తగా పుట్టుకొచ్చిన ప్రేమలోని ఆంతర్యాన్ని, బీసీ హక్కులు, డిమాండ్ల అమలు విషయాల్లో ఆయా పార్టీలు వేసిన రాజకీయ కుప్పిగంతులను బడుగు బలహీన వర్గాలు గుర్తించడం లేదనుకోవడం ఆ రెండు పార్టీల అమాయకత్వానికి నిదర్శనం. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ల నుంచి దళిత, గిరిజనులతో పాటు అటుఇటు గా బడుగుల జీవితాలు కూడా పేదరికంలో మగ్గిపోతుండటం, రాజకీయ-ఉద్యోగ అవకాశాలకు ఆమ దదూరంలో నిలవడమన్నది జగమెరిగిన సత్యం. కులగణన పేరుతో బడుగుల పట్ల ప్రేమ నటిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు ఏడున్నర దశాబ్దాల నుంచి దేశాన్ని పాలిస్తున్నాయి. కానీ బడుగుల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ, ఉద్యోగ, విద్యా అవకాశాల కల్పనను ఆ రెండు పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. బీసీల ఆకాంక్షలు, సమస్యల పట్ల ఈ రెండు పార్టీలకు సైద్ధాంతిక అవగాహన, ప్రాతిపదిక లేనే లేవు. దాదాపు 50 ఏండ్ల పాటు మైనారిటీలు, దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్, ఆయా సెక్షన్లలో తమ ఆటలు సాగడం లేదని తెలిసిన తర్వాతే, ఇప్పుడు బహుజన వాదాన్ని నెత్తికెత్తుకుని కపట నాటకానికి శ్రీకారం చుట్టింది. 60 ఏండ్ల పాటు బహుజన వాదం గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది. తమ హయాంలో 11 సార్లు జనాభా లెక్కలు తీసినప్పటికీ ఒక్కసారి కూడా కులగణన చేపట్టాలనుకోకపోవడం ఆ పార్టీ సైద్ధాంతిక ఆత్మవంచనకు నిదర్శనం. తమ ప్రభు త్వం కూలిపోయాక వచ్చిన మండల్ కమిషన్, దాని సిఫారసుల అమలుపై 1990 సెప్టెంబర్ 6న లోక్‌సభలో రాజీవ్‌గాంధీ చేసిన ప్రసంగాన్ని ఈ దేశంలోని ఏ బీసీ కూడా కలలో కూడా మరిచిపోడు. మండల్ కమిష న్ సిఫారసులను అమలు చేసి 27 శాతంబీసీలకు రిజర్వేషన్ ఇస్తే దేశం విచ్ఛిన్నమవుతుంది, కులయుద్ధాలు వస్తాయన్న రాజీవ్‌గాంధీ వ్యాఖ్యలు బహుజన చరిత్రలో అతిపెద్ద ద్రోహంగా మిగిలిపోతాయి. ఇంతేకాదు కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక ప్రమాణాల ఆధారంగా రిజర్వేషన్లు ఉండాలని రాజీవ్ సూచించారు. రాజీవ్ ప్రసంగం తర్వాతనే ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్‌లలోని ఓబీసీలు కాంగ్రెస్‌కు దూరమయ్యారు. అక్కడ కొత్త ఓబీసీ రాజకీయశక్తులు పుట్టుకొచ్చాయి. కులాలవారీగా కాకుండా ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండాలని మూడున్నర దశాబ్దాల కింద ప్రకటించిన కాంగ్రెస్‌కు రిజర్వేషన్ల అసలు లక్ష్యం, ఉద్దేశం ఇప్పటికీ అర్థం కాలేదు. ఈ రోజు బహుజనుల పట్ల ఎక్కడ లేని ప్రేమను నటిస్తున్న కాంగ్రెస్, 50 ఏండ్ల క్రితమే బీసీలకు తగిన రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే ఈనాడు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేయాల్సిన అవసరం ఉండేది కాదు. కులగణన ప్రకటనను కేంద్ర ప్రభు త్వం చేసిన వెంటనే రాహుల్‌గాంధీ ఒక్కడితోనే ఇది సాధ్యమైందన్న కాంగ్రెస్ వాదనలో ఆవగింజంత నిజం కూడా లేదు. బీజేపీ మత ఎజెండాను ఎదుర్కోవడానికి, తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు గతాన్ని మరచిపోయి, బహుజనవాదంతో లభించే ఓట్ల కోసమే రాహుల్‌గాంధీ ఈ డ్రామాలు ఆడుతున్నాడు. రాహుల్‌గాంధీ కులగణన రాగం ఎత్తుకున్న తర్వాత రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్‌లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఆయా రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేపట్టలేదో కర్ణాటకలో పదేండ్ల కిందట జరిగిన కులగణనను ఇప్పటికీ ఎందుకు బయటపెట్టడం లేదో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణ న సర్వేను మోడల్‌గా రాహుల్‌గాంధీ చెప్పడం ఆ పార్టీ సిగ్గులేనితనానికి నిదర్శనం. జనాభాకు అనుగుణంగా అవకాశాల కేటాయింపునే కోరుతున్న బహుజనుల దీర్ఘకాలిక డిమాండ్‌ను తుంగలో తొక్కి, అనుకూల సామాజికవర్గాల సంఖ్యను కృత్రిమంగా పెం చేందుకు సర్వేను వాడుకున్నారు. లక్షలాది మంది బహుజనుల సంఖ్యను తక్కువగా చూపించి జరిగిన అన్యాయాన్ని తెలంగాణ మోడల్‌గా దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం విడ్డూరం. 75 ఏండ్లుగా బహుజనుల ఆకాంక్షలను పట్టించుకోకుండా దారుణంగా మోసం చేసినందుకు బీసీలకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి. అప్పుడే కాంగ్రెస్ చేసిన పాపాలకు కొంతైనా ప్రాయశ్చిత్తం కలుగుతుంది. ఒక వ్యక్తిని, వ్యవస్థను అర్థం చేసుకోవాలంటే వారి చరిత్ర కూడా అధ్యయనం చేయాలి. అప్పుడే వారి నినాదాల వెనుకున్న ప్రయోజనాలు, అజెండాల వెనుకున్న మర్మాలను గుర్తించవచ్చు. కాంగ్రెస్ కొత్తగా ఎత్తుకున్న బహుజన నినాదం పట్ల ఈ దేశ బీసీలు జాగ్రత్తగా ఉండాలి. అట్లనే మోదీ కులగణన అజెండాలోని మర్మాన్ని అర్థం చేసుకోవాలి. మహా త్మా పూలే సినిమా విడుదల విషయంలో కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వ యంత్రాంగం, వ్యవస్థలు వ్యవహరించిన తీరును చూసిన తర్వాత కులగణన నిర్ణయం, ఆ తర్వాతి ఫలితాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే అనేకసార్లు ఆ రెండు పార్టీల చేతిలో మోసపోయిన బీసీ బిడ్డలు తమ నిజమైన మిత్రులు ఎవరో తెలుసుకోవాలి. లేదంటే ఇంకో వందేండ్లు అయినా అగ్రవర్ణ జాతీయ పార్టీల ఎన్నికల అస్త్రాలుగా మాత్రమే బీసీలు మిగిలిపోతారు. తస్మాత్ జాగ్రత్త..

# కగార్‌ను నిలిపివేయాల్సిందే!



మావోయిస్టుల పేరుతో దేశవ్యాప్తంగా సాగుతున్న ఎన్‌కౌంటర్ హత్యాకాండ పతాకస్థాయికి చేరింది. పట్టుకొని బంధించి కాల్చి చంపి ఎన్‌కౌంటర్ అని ప్రకటించే ఆనవాయితీ దేశంలో కొనసాగుతున్నది. ఇలా ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేయడమనేది ఉమ్మడి ఏపీ భూభాగంలో 1924 నుంచి కొనసాగుతున్నది. 1975 ఎమర్జెన్సీ కాలంలో జలగం వెంగళరావు కొనసాగించిన ఎన్‌కౌంటర్ హత్యాకాండతో శ్రీకాకుళంసాయుధ రైతాంగ పోరాటం పూర్తి అణచివేతకు గురైంది. అక్కడినుంచి జగిత్యాల, సిరిసిల్ల జైత్రయాత్రలు అణచివేయడానికి తెలంగాణలోని కొన్ని ప్రాం తాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి 127 సాయుధ క్యాంపులతో అణచివేతను కొనసాగించారు. ఆ తర్వాత వచ్చిన పీపుల్స్‌వార్ ఉద్యమంపై చివరికి నల్లమలలో కొనసాగిన ఉద్యమాలపై ఎన్‌కౌంటర్ హత్యాకాండ కొనసాగుతూ ఉద్యమాలను ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లోనే ఉనికిలో లేకుండాచేసింది. ఆ క్రమంలోనే 1980ల ప్రాం తంలో దండకారణ్యంలో ప్రవేశించిన పీపుల్స్‌వార్ 2004లో మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్‌తో కలిసి మావోయిస్టు పార్టీగా అవతరించిన తర్వాత జార?ండ్, బీహార్, పశ్చిమబెంగాల్ ప్రాంతాల్లో బలమైన ఉద్యమ ప్రాంతాలను నెలకొల్పుకొన్నది. ఆ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం 185 జిల్లాలలో మావోయిస్టు ఉద్యమ ప్రభావం ఉన్నదని ప్రభుత్వ లెక్కలే ప్రజల ముందు పెట్టాయి. కానీ 1990ల నుంచి ప్రారంభమైన దండకారణ్యంలోని ఉద్యమ అణచివేత సల్వాజుడుం, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్‌లను దాటుకొని నేడు ఆపరేషన్ కగార్‌లో వేలాది బలగాలు చుట్టుముట్టి కాల్చివేసి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తున్న అత్యంత కడుహీన స్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయి. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ద్వారా ప్రజలకు ప్రాథమిక హక్కులను హామీ పడ్డ ప్రభుత్వాలు ఆచరణలో ఏమీ లేకుండా చేస్తున్నాయి. చివరికి ఆర్టికల్ 21 ప్రసా దించే జీవించే హక్కు కూడా లేకుండా ఎన్‌కౌంటర్ పేరు తో వేటాడుతున్నాయి. ఇప్పటికే రెండున్నర దశాబ్దాల్లో 16 వేలకు పైగా మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో ప్రభుత్వాలు కాల్చిచంపాయి. ఏ ఎన్‌కౌంటర్‌పై కూడా ఏ రాష్ట్రంలో సరైన న్యాయ విచారణ జరుగకుండానే కేసులు మూతబడిపోతున్నాయి. దీనితో ప్రభుత్వాలు యథేచ్ఛగా పోలీసు బలగాలతో కాల్చి చంపించి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తున్నాయి. అందుకు అనేక మిలిటరీ ఆపరేషన్ల పేర్లను సాకుగా వాడుతున్నాయి. కానీ, ఇదే ఎన్‌కౌంటర్ హత్యాకాండకు వ్యతిరేకంగా ఉమ్మడి ఏపీలో 1997లో కన్నాభిరాన్ ఆధ్వర్యంలో న్యాయస్థానంలో పోరాటం ప్రారంభించారు. దాని తీర్పులో భాగంగా 2009, ఫిబ్రవరి 6న భాగంగా ఉమ్మడి ఏపీ విస్తృత ధర్మాసనం ఒక బలమైన తీర్పును వెలువరించింది. అది వెలువడిన 6 నెలల కాలం అంటే ఆ తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చేంత వరకు ఎన్‌కౌంటర్లు జరుగలేదు. ఆ తర్వాత 2014లో పీయూసీఎల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేస్‌లో 16 గైడ్‌లైన్లతో ఇచ్చిన తీర్పును సుప్రీం కూడా ఖరారు చేసి ఉమ్మడి ఏపీ తీర్పును వెనక్కి నెట్టేసింది. ఈ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలోనే ఎన్టీఆర్ కాలంలో 1989లో ఆ ఏడాదే అత్యంత ఎక్కువ గా 275 ఎన్‌కౌంటర్ హత్యలు జరిగాయి. ఆ నేపథ్యంలో తెలంగాణ యువత ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపబడుతున్న స్థితిలోనే రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఎస్.ఆర్.శంకరన్ చేసిన దశాబ్దకాల కృషిలో భాగంగానే 2004లో వైఎస్ఆర్ ప్రభుత్వానికి, పీపుల్స్‌వార్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరిగాయి. కానీ, ఆ చర్చల్లో కీలక భూమికను పోషించిన భూమి విషయం వచ్చేసరికి రెండవ దఫా చర్చల్లో పరిష్కరించుకుందామని మొదటి దఫా చర్చలను ముగించారు. రెండవ దఫా చర్చలేమో కానీ మళ్లీ నల్లమల అంతా రక్తం ఏరులై పారి చర్చల వాతావరణమే లేకుండా పోయింది. మొత్తంగా ప్రభుత్వాలు ఎవరినైనా చంపాలనుకుంటే ఎన్‌కౌంటర్ ఆయుధాన్ని చాలా బలంగా ఉపయోగించుకుంటాయి. ఇప్పుడు 2024లో ప్రారంభమైన ఆపరేషన్ కగార్ ఒక ఏడాదిలోనే 350కి పైగా ఆదివాసీల హత్యలు, 45 ఎన్‌కౌంటర్లతో మేధావులను, ప్రజా సంఘాలను, ప్రతిపక్ష పార్టీలను ఆందోళను గురిచేయడం గర్హనీయం. ఈ నేపథ్యంలో మధ్య భారతంలో ఒక బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ కూడా తన పేరుతో ఆదివాసీల నర సంహారాన్ని కొనసాగించడాన్ని చూడలేక, సహించలేక చర్చల ప్రక్రియలో తానే ముం దుగా కాల్పుల విరమణ ప్రకటించి నెల రోజులుగా శాంతికోసం ప్రయత్నిస్తున్నది. కానీ, కేంద్రం ఇప్పటివరకు ఆ శాంతి ప్రక్రియపై స్పందించలేదు. ఈ నేపథ్యంలో 20 25, ఏప్రిల్ 27న తెలంగాణలోని ప్రతిపక్ష బీఆర్ఎస్ స్పష్టంగా ఆపరేషన్ కగార్‌ను ఆపాలని ప్రకటించింది. ఈ నేపథ్యంలో చర్చలు కూడా కొనసాగించాలని లక్షలాది జనం ముందు కేసీఆర్ ప్రకటించారు. నిజంగా ఒక ప్రజాస్వామ్య దేశంలో మనుషులను ఎన్‌కౌంటర్ పేరుతో వేటాడి హత్య చేయడమనేది సరైంది కాదు. రాజ్యాం గానికి విరుద్ధం. కార్పొరేట్ల కోసం తన సొంత ప్రజలను శత్రుదేశ ప్రజలుగా చిత్రించి యుద్ధం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ హత్యాకాండను అడ్డుకోవాల్సిందే. ఆ నేపథ్యంలోంచే దేశంలోని బుద్ధిజీవులు ప్రజాస్వామికవాదులు, మేధావులు ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. ఆ వైపుగా ప్రభుత్వం ఆలోచించాలి. లేకుంటే ప్రజా తిరుగుబాటు తప్పదు.

## వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో

# ముస్లింలకు ఎలాంటి ఆందోళనవసరం లేదు

### ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షాన ఉన్నారు...ఎమ్మెల్యే దగ్గుపాటి

### అశోక్ నగర్ ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

### స్మశాన వాటికల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తాం

### అనంతపురం అర్బన్ లో అభివృద్ధి ఎలా ఉంటుందో ఏంటో చూపిస్తున్నాం





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 06: వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ముస్లింలకు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది రానివ్వరని ఆయన అన్నారు. అశోక్ నగర్ లో ఉన్న ముస్లింల స్మశాన వాటిక ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షకీల్ షఫీ, మేయర్ వసీం, కమిషనర్ బాలస్వామి లతో పాటు ఇతర మైనార్టీ విభాగం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు వక్ఫ్ సవరణ బిల్లు తర్వాత ఆందోళనలో ఉన్నారని అయితే ఏపీలో వారి హక్కులకు వారి ఆస్తులు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షాన నిలుస్తారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని అశోక్ నగర్ లోని కబరస్తాన్ పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా.. ఇటువైపు చూడలేదన్నారు. ఇక్కడ ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని షకిల్ షఫీ తన దృష్టికి తీసుకురాగానే 80 లక్షల రూపాయలు నిధులు తీసుకొచ్చామన్నారు. 67 లక్షలతో ప్రహరీ గోడ, 13 లక్షలతో లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే హిందూ స్మశాన వాటికలో కూడా 45 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ అంత్యక్రియల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు అనంతపురం నగరంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త కనిపించకుండా చేస్తామన్నారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఇప్పటికే ప్రతిపాదన పంపినట్లు వివరించారు. 80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు త్వరలోనే జరుగుతాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగితే ఎలా ఉంటుందో ఇప్పుడు చూపిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మోద్దిన్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి మైనార్టీ నాయకులు తాజుద్దీన్, పూల భాష, కట్టుబడి బాబాజీ, ఆటో హబ్ దాదు, నూర్, మున్సిపల్ అధికారులు, మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం!



'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలిటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్బంధకాండ ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులు.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్నది. గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరున సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడిది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికి రక్తపాతం? ఆపరేషన్ కగార్ అంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవ పోరాటం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. అందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్య గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం.దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ ఆదివాసీలకు అలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోచుకునే ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్ శక్తులు, వారి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపారు.ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్టం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దాల కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది.ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌పీ, మిట్టల్, వేదాంత రిసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోచుకునే అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్తూ కొల్లగొట్టాలే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరణ. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది.కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ధ్వంసం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. అపారమైన వర్షపాతానికి మూలాధారం.భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్యావరణానికి కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంతా గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఒక సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నదిబిడ్డల్లో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# ఉగ్రవాదం.. కలసికట్టుగా ఉంటేనే అంతం



కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచంలోని పౌరులందరూ ఖండించారు. ఆ దాడిలో మరణించిన అమాయక ప్రజలకు అశ్రు నివాళులర్పించారు. అలా చేయని వారిని మనం మనుషులుగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఉగ్రదాడిని దేశ సార్వభౌమత్వం మీద జరిగిన దాడిగా మనం పరిగణించాల్సిన అవసరం ఉన్నది.ఈ దాడులకు ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా కారకులైన ప్రతీ వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.శవాలపై పేలాలు ఏరుకునే వ్యక్తులు ప్రతీ చోట ఉంటారు. అట్లాగే ఈ ఉగ్రదాడి నుంచి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న కొందరు దురాశావాదులు ఒక మతం, మరో మతంపై జరిపిన దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఈ దురాశావాదులే ఉగ్రవాదుల పన్నాగంలో చిక్కినట్టుగా అర్థమవుతున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రుల గృహ నిర్బంధం నుంచి నెలల తరబడి ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేసేదాకా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కశ్మీర్ నిస్తేజంగా మారింది. ఈ క్రమంలో మొన్న జరిగిన ఎన్నికల తర్వాత కశ్మీర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. కశ్మీరీల జీవనాధారమైన పర్యాటకరంగం ఇప్పుడిప్పుడే ఆశాజనకంగా మారుతున్నది. ఈ సమయంలో ఉగ్రవాదులు దాడులు చేయడం, ఆ దాడుల్లో పదుల సంఖ్యల్లో ప్రాణాలు పోవడం అత్యంత ఖండనీయం. దీంతో కశ్మీర్ మళ్లీ అగాధంలోకి వెళ్లిపోతుందనడంలో సందేహం లేదు.దాడులు జరిపిన ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్పులు జరిపారని కొందరు చెప్తున్నారు. దేశంలో మతపరమైన అలజడి సృష్టించి, భారతీయ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలన్నదే ఉగ్రవాదుల పన్నాగం. ఈ కుటిల పన్నాగాన్ని పసిగట్టని కొందరు మేధావులు దేశం మీద దాడి జరిగిందనే విషయాన్ని పలుచన చేస్తున్నారు. కేవలం హిందువులపై జరిగిన దాడులుగానే ప్రచారం చేస్తున్నారు. కానీ, తను తప్పించుకునే అవకాశం ఉన్నప్పటికీ హిందూ బంధువులను కాపాడాలనే ఉద్దేశంతో సయ్యద్ ఆదిల్ హుస్సేన్‌షా అనే ఒక ముస్లిం యువకుడు ఉగ్రవాదిని నిలువరించాడు. ఈ క్రమంలో తను ప్రాణాలను కోల్పోయాడు. కానీ, కొందరు మేధావులు సయ్యద్ దేశభక్తిని, త్యాగాన్ని గుర్తించకపోవడం శోచనీయం. ఈ ఉగ్ర దాడిలో గాయపడిన హిందూ పర్యాటకులను కశ్మీర్ ముస్లింలు తమ భుజాలపై మోసుకెళ్లి కాపాడారు. వారి మానవత్వమూ ఈ మేధావులకు కనిపించడం లేదు.మన దేశంతో సంబంధం లేని ఉగ్రవాది, మతం అడిగి మరీ చంపాడని ఆక్రోశిస్తున్న మేధావులకు మన దేశ పౌరుడు, రైల్వే కానిస్టేబుల్ అయిన చేతన్ సింగ్ ముంబై రైలులో కలియతిరుగుతూ అమాయకులైన తోటి దేశ పౌరులు, ముస్లిం ప్రయాణికులను ఒక్కొక్కరిని కాల్చిచంపిన సంఘటన గుర్తుండే ఉంటుంది. మళ్లీ నేను గుర్తుచేయాల్సిన అవసరం లేదనుకుంటాను. 'జై శ్రీరాం' అనలేదని కొట్టిచంపిన ఉగ్రవాదులు, 'కలిమా' చదువలేదని కాల్చిచంపిన ఉగ్రవాదులు ఒకే రాక్షస సంతతికి చెందినవారుగా మనం గమనించాలి. మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ౌ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే 2019 ఫిబ్రవరి 14వ తేదీన వందల కిలోల ఆర్డీఎక్స్‌తో దేశంలోకి చొరబడి 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను చంపినవారిని ఇంతవరకు శిక్షించలేదు. అందుకే ఉగ్రదాడులు జరుగుతున్నాయి. వీళ్లేం చేయలేరనే ధైర్యంతో ఉగ్రవాదులు విర్రవీగిపోతున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం. ఈ ప్రశ్నలన్నింటికి సమాధానాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పాలని దేశ ప్రజలు కోరుతున్నారు. పెద్ద నోట్లు రద్దుచేస్తే ఉగ్రవాదం నశించిపోతుందన్నారు, దొంగ నోట్లు ముద్రించలేక తీవ్రవాదులు అడుక్కుతింటారని భ్రమలు కల్పించారు. 370 ఆర్టికల్ రద్దు చేస్తే ఉగ్రవాదులు ఆకలితో అలమటించి ఆత్మహత్యలు చేసుకుంటారని, కశ్మీర్‌లో శాంతి నెలకొంటుందన్నారు. అంతేకాదు, ఇక మనం కూడా కశ్మీర్‌లో భూములు కొనుక్కోవచ్చని గోదీ మీడియా చేసిన ప్రచారాలను నమ్మినవారిలో నేనూ ఒకడిని.అగ్నిపథ్ స్కీం పేరిట భద్రతాదళాల కుదింపు, పర్యాటకులకు భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిఘా వర్గాలు వైఫల్యం చెందడం వల్లనే ఈ ఉగ్రదాడి జరిగిందనేది జగమెరిగిన సత్యం. కానీ, ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కొందరు మేధావులు, గోదీ మీడియా మతం రంగు పులుపుతున్నది. బీజేపీయేతర ప్రభుత్వాలేవీ దేశాన్ని కాపాడలేవని, హిందూ మతాన్ని రక్షించేది ఒక బీజేపీనే అని, హిందువులకు రక్షకుడు మోదీ మాత్రమేనని బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారం చేస్తున్నది. కానీ, బీజేపీ నేతృత్వంలో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే కాందహార్ హైజాక్ జరిగింది. కార్గిల్ చొరబాటు జరిగింది. అమర్‌నాథ్ యాత్రికులపై, అక్షరధాం మందిరంపై దాడులు జరిగాయి. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే పార్లమెంటు మీద దాడులు జరిగాయి. అంతెందుకు, మన మోదీ ప్రధాని అయ్యాకనే పఠాన్‌కోట్, యూరి సైసిక్టర్, పుల్వామా దాడులు జరిగాయి. కానీ, వీటిగురించి ఈ వాట్సాప్ యూనివర్సిటీ ఏ చర్చ చేయదు. బీజేపీయేతర ప్రభుత్వాల చేతకానితనం వల్లనే ఉగ్రదాడులు జరిగాయని చెప్తున్న వాట్సప్ యూనివర్సిటీ, గోదీ మీడియా%ౌ% మరి ధర్మ రక్షకుడైన మోదీ పాలనలో ఉగ్రవాదులు ఎందుకు యథేచ్ఛగా దాడులు చేయగలుగుతున్నారో చెప్పకపోవడం కడు శోచనీయం.మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ౌ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.దేశంలో ఒక నేరం జరిగినప్పుడు, ఆ నేరం వల్ల ఎవరు లబ్ధి పొందారనే విషయాన్ని శోధించి వారిని కూడా ఆ నేరంలో భాగం చేయాలి. చట్టం ప్రకారం ఆ ప్రక్రియ అనివార్యం. ఉగ్రదాడుల వల్ల కశ్మీరీలకు కాని, భారత ముస్లిం సమాజానికి కాని జరిగే లాభం ఏమీ లేదు. కశ్మీర్‌ను ఒక సజీవ సమస్యగా ఉంచితే పాకిస్థాన్ రాజకీయ నాయకులకు ఓట్లు పడుతాయి. రాజకీయ లబ్ధి చేకూరుతుంది. భారతీయ సమాజం మతం పేరిట విచ్ఛిన్నమైతే వారికి సంతోషం కలుగుతుంది. ఇలాంటి దుశ్చర్యల వల్ల, మతపరమైన విభజనల వల్ల ఎవరికి లాభం చేకూరుతుందో ఇకనైనా ప్రజలు గమనించాలి. ఉగ్రవాదుల దాడుల్లో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని యావత్ దేశం శోకసంద్రంలో మునిగితే, బీహార్ ఎన్నికలే ప్రధానం అనుకొని ప్రచారం చేసిన ప్రధాని మోదీని ఏమనాలో కూడా ప్రజలే నిర్ణయించాలి.భారత జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకుడు నాథూరాం గాడ్సే మొదటి తీవ్రవాది. ఆయన బ్రాహ్మణుడు అయినంత మాత్రాన బ్రాహ్మణ సమాజం మొత్తాన్ని తీవ్రవాదులు అనలేం కదా? ఇందిరా గాంధీని సిక్కు తీవ్రవాదులు హత్యచేసినంత మాత్రాన సిక్కులందరినీ ఖలిస్థానీలు అనలేం కదా? రాజీవ్ గాంధీని తమిళ ఈలం తీవ్రవాదులు చంపినంత మాత్రాన తమిళులందరి మీద ఉగ్రవాద ముద్ర వేయలేం కదా? మణిపూర్‌లో క్రైస్తవులను చంపిన తీవ్రవాదులు హిందువులైనంత మాత్రాన హిందువులందరు ఉగ్రవాదులనడం ఎంత తప్పో, దాయాది దేశ ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యలను మొత్తం ముస్లిం సమాజానికి అంటకట్టడం కూడా అంతే తప్పు. అందుకే, విదేశీ ఉగ్రవాదులు చేస్తున్న దుశ్చర్యలకు మన భారతదేశ ముస్లింలను బాధ్యులను చేయడం నిజంగా సిగ్గుచేటు. భారత సమాజం మొత్తం

# సుమతీ శతకంలో చేరని పద్యాలు

సుమతీశతకం యొక్క తాళపత్ర ప్రతులలో ఉన్న, ముద్రిత సంచికల్లో లేకపోయిన పద్యాలను భట్టు వెంకటరావు ఎంపిక చేసి భావవివరణతో అందించారు. ఈ పద్యాలు 1811లో కరుటూరి అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో లభించాయి, వాటిలో కొన్నింటి చివరి పాదాలు మాత్రమే నష్టపోయినవిగా ఉన్నాయి.ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్థంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి. ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి.

ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య.

కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సాముగ చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబుచ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం.

కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునసుచీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం.

కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం.

కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

కం. యెడ్డెడు సతివలపెరుగని జడ్డలబడి తిరుగువాడు జాణుండగునా యడ్డముదిడ్డము దిరిగితె తెడ్డెరుగునె పాలతీపి తెలియర సుమతీ! (106) రాత సరిగా లేక చదవడానికి కష్టంగా ఉన్న పద్యాలు పది వరకూ ఈ తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అటువంటి పద్యాలలో ఇది ఒకటి. రాతలో మూడవ పాదంలో అక్షరాలు 'యడ్డముడిగటము దిరిగితె' అని ఉన్నాయి. పద్యం భావానికి సరిపోయేట్లుగా మూడో పాదం సవరించి రాయబడింది. సరసత తెలియని వ్యక్తులతో చేసే స్నేహం వలన ఇంట్లోని భార్య పిల్లలకు కష్టమే కలుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదని చెప్పడం ఇందులో భావం.

కం. చెపలత లాభము చెరుచును నెపమున పగవారి గూడి నేరము లెంచున్ అపవాదించును నమ్మిక కపటాత్మునితోడి పొందు కాదుర సుమతీ! (91) సుమతీశతకంలోని పద్యాల ముద్ర పూర్తిగా ఉన్న పద్యాలలో ఇది ఒకటి. మూడవ పాదంలో 'అపలాచించ్చును నంమ్మిక' అని రాతలో అక్షరాలను బట్టి 'నమ్మకం అతిగా వాదించేలా చేస్తుంది' అన్న భావం గ్రహించి, దానికి దగ్గరగా సరిచేయబడింది.

కం. పగవాడు తనకు జిక్కిన పగచంపుట మేలు చేసి పంపుట ధరలో పగవానికదియె చంపుట తగువానికి అదియె నీతి తథ్యము సుమతీ! (52) శత్రువు నిస్సహాయుడై చిక్కిన తరువాత కూడా అతడిని పగవానిగా చూడడం మానవత్వంతో కూడుకున్న పని కాదని, కరుణించి వదిలి వేయడమే సరైనది అని ఇందులో భావం.

కం. కుటిలాత్ముని నొనగూడకు పటువై సభలోన వెడల బల్కకు మతి దు ర్ఘటమగు కార్యము శాయకు నిటలాక్షుని మీద భక్తి నిల్పుము సుమతీ! (57) కుటిలస్వభావుడైన వ్యక్తితో స్నేహం చేయడం, సభలో అందరి ఎదుట అవసరాన్ని మించిన గొప్పదనపు మాటలను మాట్లాడడం, నలుగురికి హాని చేసే పనులను చేయడం వంటివి తగని పనులని, నిటలాక్షుడైన శివుడిని నిరతం ధ్యానించడం శ్రేయస్సును కలుగజేస్తుందని చెబుతుంది పై పద్యం.

కం. కనరానిది పరతత్వము వినరానిది గురువు నింద, వినికనియైనన్ అనరానిది పరుషత్వము మనరాదవివేకి తోడ మతముర సుమతీ! (73) మనిషి చూపు దైవత్వానికి సంబంధించిన సంగతులను చూడలేదు. అలాగే సత్పురుషుడు గురువును చేసే నిందను వినలేడు. ఒకరిని గురించి చెడుగా విన్నప్పటికీ, చూసినప్పటికీ కూడా పరుషంగా మాట్లాడకూడదు. అలాగే, అవివేకితో స్నేహం ఎక్కువ కాలం కొనసాగించకూడదు అని భావం.

కం. తెరవున యేనుగు పొడగని మొరయించుకు వెర్రిగండు మొరగిన భంగిన్ దొర నల్పుడెరుగ కాడిన సరిసేయగ వలదు వాని సహజము సుమతీ! (74) ఏనుగు దారిలో నడుస్తున్నప్పుడు అల్ప జంతువులు భయంతోనూ, ఆశ్చర్యంతోనూ అనవసరమైన ఆర్భాటం చేసి అభాసుపాలైనట్లుగా, అల్పుడైన వ్యక్తి విజ్ఞత కోల్పోయి మాటాడే మాటలను గురించి ఉత్తముడైన వ్యక్తి పట్టించుకోనవసరం లేదని, ఒకవేళ సరిచేసే ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నం వలన కూడా ప్రయోజనం ఉండదని భావం.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710